RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, మే 19, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 35 | పేజీలు: 8 | వెల : రూ.1



## త్వరలో హైదరాబాద్ మెట్రో రద్దీకి చెక్.. ఇక ప్రయాణం సుఖమయం

## కాళేశ్వరం అంత్య పుష్కరాలకు 3,360 బస్సులు



- ఈ నెల 21 నుంచి జూన్ 1 వరకు సరస్వతి అంత్య పుష్కరాలు
- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు
- ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను పెంచుతున్నట్లు రీజనల్ మేనేజర్ వెల్లడి
- మహాలక్ష్మి ప్రయాణికులకు ఉచిత ప్రయాణం ఉంటుందన్న రీజనల్ మేనేజర్



## 8మంది వద్ద అప్పులు

- అందులో ఇద్దరిని లేపేశారు... రంగారెడ్డి జిల్లాలో దారుణం
- అప్పు ఇచ్చిన 8 మందిని చంపేందుకు ప్లాన్
- ఇద్దరిని ఫామ్‌హౌస్‌కు పిలిపించి హత్య చేసిన నిందితులు

## ముంబై-అహ్మదాబాద్ హైవేపై రోడ్డు ప్రమాదం... 12 మంది దుర్మరణం



- పెళ్ళి బృందంతో వెళ్తున్న చిన్న ట్రక్కును ఢీకొట్టిన కంటైనర్
- ఘటన జరిగినప్పుడు ట్రక్కులో 100 మందికి పైగా ప్రయాణికులు
- గాయపడిన వారిలో విషమంగా కొందరి పరిస్థితి



## హరిత భాగస్వామ్యానికి భారత్- నార్వే అడుగు

- శుద్ధ ఇంధనంపై మోదీ, జోనాస్ విస్తృత చర్చలు
- హరిత వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఒప్పందం
- వాతావరణ మార్పుల నియంత్రణపై సమష్టి కృషి
- సముద్ర వాణిజ్యం నుంచి అంతరిక్షం దాకా సహకారం
- డిజిటల్, ఆర్కిటిక్ పరిశోధనలపై కీలక చర్చలు
- యూరప్‌తో కొత్త స్వర్ణయుగమని మోదీ వ్యాఖ్య

ఓస్లో: యూరప్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో హరిత వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నారు. శుద్ధ ఇంధనం, వాతావరణ మార్పుల నియంత్రణ, తక్కువ కర్బన ఉద్గారాలతో సముద్ర వాణిజ్యం, డిజిటల్ సాంకేతికత, అంతరిక్ష పరిశోధనలు, ఆర్కిటిక్ అధ్యయనాల వరకు పలు రంగాల్లో ఇరు దేశాలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఓస్లోలో జరిగిన ద్వైపాక్షిక చర్చల సందర్భంగా మోదీ మాట్లాడుతూ పర్యావరణ అనుకూల అభివృద్ధి కోసం భారత్, నార్వే

(మిగతా 2వ పేజీలో)

# కేరళకు సీఎంగా సతీశన్ ప్రమాణ స్వీకారం

## ఇరవై మంది మంత్రులతో కొత్త మంత్రివర్గం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- జూన్ పదిహేనునుంచి అమలుకు నిర్ణయం
- ఆశా, అంగన్‌వాడీ సిబ్బందికి గౌరవ భృతి పెంపు
- ప్రమాణ స్వీకారానికి రాహుల్, ఖర్గే, రేవంత్ హాజరు



తిరువనంతపురం: కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూ డీఎఫ్ విజయంతో వి.డి. సతీశన్ సోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు రమేశ్ చెన్నితాల సహా ఇరవై మంది మంత్రులతో కొత్త మంత్రివర్గం బాధ్యతలు చేపట్టింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ మంత్రులతో ప్రమాణం చేయించారు. యూడీఎఫ్ కూటమిలో భాగమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్‌తో పాటు

(మిగతా 2వ పేజీలో)



## దేశంలో అంతర్గత భద్రత బలోపేతం

- 3 ప్రధాన సమస్యలు అంతరించాయని అమిత్ షా వెల్లడి
- తెలంగాణ పోలీసు అధికారులకు ప్రత్యేక సన్మానం
- నక్సలిజం అణచివేతలో సేవలకు ప్రశంసలు
- డీజీపీ సీవీ ఆనంద్‌కు గౌరవం
- శివధర్‌రెడ్డి, సుమతి, అనిల్‌కుమార్‌ల సేవల గుర్తింపు

జగ్‌దల్‌పూర్: దేశంలో ప్రధాన అంతర్గత భద్రతా సమస్యలైన నక్సలిజం, జమ్మూకశ్మీర్ తీవ్రవాదం, ఈశాన్య ప్రాంతాల్లో తిరుగుబాట్లు దాదాపు పూర్తిగా తగ్గిపోయాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగ్‌దల్‌పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో మావోయిస్టులకు కేంద్రంగా ఉన్న బస్తర్ ప్రాంతాన్ని కచ్చితమైన ప్రణాళికతో నక్సల్‌రహితంగా మార్చామని తెలిపారు. వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేయడంలో కీలకపాత్ర పోషించిన తెలంగాణ పోలీసు అధికారులను ఈ సందర్భంగా అమిత్ షా సన్మానించారు. తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, మాజీ డీజీపీ మరియు రాష్ట్ర భద్రతా సలహాదారు బి.శివధర్‌రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ అనిల్‌కుమార్, మల్కాజిగిరి కమిషనర్ సుమతి తదితరులకు జ్ఞాపికలు అందజేశారు. నక్సలిజం నిర్మూలనలో వారి సేవలను ప్రత్యేకంగా అభినందించారు. మావోయిస్టులతో పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన భద్రతా సిబ్బందికి అమర్ వాటికాలో అమిత్ షా నివాళులు అర్పించారు.



## ఇరాన్-అమెరికా యుద్ధానికి తెర?.. పాక్ ద్వారా కొత్త శాంతి ప్రతిపాదన!

- యుద్ధం ముగించేందుకు అమెరికాకు ఇరాన్ కొత్త ప్రతిపాదన
- ఇరు దేశాల మధ్య మధ్యవర్తిగా పాకిస్థాన్ కీలక చర్చలు
- సమయం మించిపోతోందంటూ ఇరాన్‌ను హెచ్చరించిన ట్రంప్
- అమెరికా షరతులు కఠినంగా ఉన్నాయని ఇరాన్ అసంతృప్తి

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికాతో శాంతి చర్చల కోసం ఇరాన్ ఒక సవరించిన ప్రతిపాదనను పంపింది. ఇరు దేశాల మధ్య మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ ద్వారా ఈ ప్రతిపాదనను వాషింగ్టన్‌కు చేరవేసినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తన కథనంలో వెల్లడించింది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లో ఉంది. చర్చల్లో ప్రధాన మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ ఈ విషయాన్ని నివేదించింది. "మనకు ఎక్కువ సమయం లేదు" అని ఆ వర్గాలు వ్యాఖ్యానించినట్లు పేర్కొంది. శాంతి చర్చలు స్తంభించిన తరుణంలో ఇరుపక్షాలు తమ లక్ష్యాలను పదేపదే

(మిగతా 2వ పేజీలో)

## కేబీఆర్ పార్కు చెట్ల నరికివేతకు సుప్రీంకోర్టు స్టే

**ఎకో సెన్సిటివ్ జోన్‌లో చెట్లు నరకొద్దని ఆదేశాలు**

- ఫ్లైఓవర్ పనులపై న్యాయస్థానం జోక్యం
- కేబీఆర్ పరిసరాల్లో నిర్మాణాలపై తాత్కాలిక అడ్డుకట్ట
- పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట
- 'గ్రీన్ లంగ్స్ స్పేస్'ను కాపాడాలని విజ్ఞప్తి



హైదరాబాద్, మే 18 : హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కు పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఎకో సెన్సిటివ్ జోన్ (25-35 మీటర్ల పరిధి) లోపల చెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నరకరాదని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం పనులు ప్రారంభించగా, ఎకో సెన్సిటివ్ జోన్ పరిసరాల్లో చెట్ల నరికివేతను సవాలు చేస్తూ పర్యావరణ ప్రేమికురాలు కాజల్ మహేశ్వరి

(మిగతా 2వ పేజీలో)



## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. తెలంగాణ యువతి నవ్య మృతి

- రూ.50 లక్షల అప్పుతో అమెరికా పంపిన రైతు కుటుంబానికి తీరని దుఃఖం
- కూతురు మృతితో కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు
- చికాగోలో ఎంఎస్ చదువుతున్న సమయంలో ప్రమాదం
- వెనుక నుంచి కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి

నల్లగొండ: విదేశాల్లో ఉన్నత చదువులు చదివి ప్రయోజకురాలై కుటుంబానికి చేదోడువాదోడుగా నిలుస్తుందనుకున్న కూతురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఒక రైతు కుటుంబం విషాదంలో మునిగిపోయింది. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టుకు చెందిన నవ్యరెడ్డి అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. గడుసు శ్రీనివాస్‌రెడ్డి, శోభ దంపతులకు

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు
మంగళవారం, మే 19, 2026

## ఇరాన్-అమెరికా యుద్ధానికి తెర?..

# పాక్ ద్వారా కొత్త శాంతి ప్రతిపాదన!

మార్చుకుంటున్నాయని ఆ వర్గాలు తెలిపాయి. మరోవైపు అమెరికా పంపిన శాంతి ప్రతిపాదనకు తాము స్పందించామని ఇరాన్ నేడు ప్రకటించింది. ఇరు దేశాల మధ్య సందేశాల మార్పిడి జరుగుతోందని తెలిపింది. అయితే, అమెరికా డిమాండ్లు మితిమీరి ఉన్నాయని ఇరాన్ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. యుద్ధ నష్టపరిహారాన్ని చెల్లించకపోవడం, ఇరాన్ కేవలం ఒకే ఒక్క అణు కేంద్రాన్ని కలిగి ఉండాలనేవి అమెరికా ప్రధాన డిమాండ్లలో ఉన్నాయని ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయి స్పందించారు. "మా ఆందోళనలను అమెరికా దృష్టికి తీసుకెళ్లాం. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో చర్చలు జరుగుతున్నాయి" అని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. ప్రస్తుతానికి యుద్ధాన్ని ముగించడంపైనే తమ పూర్తి దృష్టి ఉందని, ఒప్పందం కుదుర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన సంకేతాలిచ్చారు.

**ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక**

ఈ చర్చలు కొనసాగుతుండగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిన్న ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "ఇరాన్‌కు సమయం మించిపోతోంది. వారు వేగంగా కదలాలి, లేదంటే ఏమీ మిగలదు. సమయం చాలా కీలకం!" అని తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. అలాగే, ఫార్చ్యూన్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. "ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్ ఆరాటపడుతోంది. కానీ, వారు ఒక ఒప్పందం చేసుకుని, ఆ తర్వాత దానికి ఏమాత్రం సంబంధం లేని పత్రాలను పంపిస్తారు" అని



అసహనం వ్యక్తం చేశారు. ఇరాన్‌తో యుద్ధం ముగిసే వరకు వడ్డీ రేట్ల కోతపై నిర్ణయం కోసం వేచి ఉండాల్సి రావచ్చని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇరాన్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న శాంతి ప్రయత్నాలు ఫలించి, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుతాయో లేదో వేచి చూడాలి.

# కాళేశ్వరం అంత్య పుష్కరాలకు 3,360 బస్సులు.. ఛార్జీలు పెంచుతున్నట్లు ఆర్టీసీ వెల్లడి

**ఈ నెల 21 నుంచి జూన్ 1 వరకు సరస్వతి అంత్య పుష్కరాలు**

**రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు**

**ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను పెంచుతున్నట్లు రీజినల్ మేనేజర్ వెల్లడి**

**మహాలక్ష్మి ప్రయాణికులకు ఉచిత ప్రయాణం ఉంటుందన్న రీజినల్ మేనేజర్**




హైదరాబాద్ : కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్య పుష్కరాలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3,360 బస్సులతో 5,772 ప్రత్యేక ట్రిప్పులను నడపనున్నారు. ఈ మేరకు వరంగల్ రీజినల్ మేనేజర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీ నుంచి జూన్ 1 వరకు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమక్షేత్రమైన కాళేశ్వరంలో పుష్కరాలు జరుగుతున్నాయని, ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక రవాణా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 5,772 ట్రిప్పులు నడిపేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. హన్మకొండ, వరంగల్ 1, వరంగల్ 2, పరకాల, నర్సంపేట, జనగామ, భూపాలపల్లి, తొర్రూరు, మహబూబాబాద్ డిపోల నుంచి కాళేశ్వరానికి 59 ప్రత్యేక బస్సులు నడుస్తాయని తెలిపారు. హన్మకొండ బస్టాండ్ నుంచి మరిన్ని ప్రత్యేక బస్సులు ఉంటాయని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను పెంచుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల నుంచి నడిచే ఆర్టీసీ ప్రత్యేక బస్సులకు 50% అదనంగా వసూలు చేస్తామని అన్నారు. మహాలక్ష్మి ప్రయాణికులకు యథావిధిగా ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని అన్నారు.

# ఆలయ పూజారుల జీతాలపై పిల్.. విచారణకు సుప్రీంకోర్టు నో

ప్రభుత్వ నియంత్రణలోని ఆలయ పూజారుల జీతభత్యాలపై దాఖలైన పిల్ తిరస్కరణ

ఈ విషయంలో జోక్యం చేసుకోలేమన్న సుప్రీంకోర్టు ధర్మాసనం

సంబంధిత అధికారులను ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ అనుమతి

పూజారులను ఉద్యోగులుగా గుర్తించాలని పిటిషన్‌లో అభ్యర్థన



దేశవ్యాప్తంగా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, సేవాదార్లు, ఇతర సిబ్బందికి ఏకరీతి వేతనాలు, సంక్షేమ ప్రణాళికను రూపొందించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే... న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ ఈ పిల్ దాఖలు చేశారు. ప్రభుత్వ ఆధీనంలోని ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, సిబ్బంది వేతనాలు, సేవా నిబంధనలను సమీక్షించేందుకు జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. వేతనాల కోడ్ 2019లోని సెక్షన్ 2(కే) ప్రకారం పూజారులను, ఆలయ సిబ్బందిని 'ఉద్యోగులు'గా గుర్తించి, వారికి కనీస వేతనం, ఇతర కార్మిక సంక్షేమ రక్షణలు కల్పించాలని అభ్యర్థించారు. ప్రభుత్వాలు ఆలయాలపై పరిపాలన, ఆర్థిక నియంత్రణ చేపట్టినప్పుడు ప్రభుత్వానికి పూజారుల మధ్య యజమాని-ఉద్యోగి సంబంధం ఏర్పడుతుందని పిటిషనర్ వాదించారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో పూజారులు, సిబ్బంది కేవలం రూ.1,000 నుంచి రూ.5,000 మధ్య ఉన్న నామమాత్రపు గౌరవ వేతనాలు, దక్షిణలపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి పెన్షన్, ఆరోగ్య సంరక్షణ వంటి సామాజిక భద్రత కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఆలయాల నియామకాలు, ఆదాయంపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటూ, అక్కడి సిబ్బందికి కార్మిక సంక్షేమ ప్రయోజనాలు నిరాకరించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 కింద కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని ఆయన వాదించారు. అయితే, ధర్మాసనం ఈ పిల్ విచారణకు విముఖత వ్యక్తం చేయడంతో సంబంధిత అధికారులను ఆశ్రయించేందుకు స్వేచ్ఛనిస్తూ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇవ్వాలని అశ్విని ఉపాధ్యాయ్ కోరారు. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. పిటిషనర్ ఉపసంహరించుకున్న కారణంగా ఈ వ్యాజ్యాన్ని కొట్టివేస్తున్నట్లు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

# త్వరలో హైదరాబాద్ మెట్రో రద్దీకి చెక్.. ఇక ప్రయాణం సుఖమయం

**హైదరాబాద్ మెట్రోకు 60 కొత్త కోచ్‌లు**

**ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వ కీలక నిర్ణయం**

**బెంగళూరు బీఈఎంఎల్‌తో ఒప్పందానికి రంగం సిద్ధం**

**15 నెలల్లో కోచ్‌ల సరఫరాకు సంస్థ హామీ**

**పెరగనున్న రైళ్ల ఫ్రీక్వెన్సీతో ప్రయాణికులకు ఊరట**



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రయాణికులకు త్వరలోనే పెద్ద ఊరట లభించనుంది. నిత్యం ప్రయాణికుల రద్దీతో కిక్కిరిసిపోతున్న మెట్రో రైళ్లలో ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 60 కొత్త కోచ్‌లను కొనుగోలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసింది. బెంగళూరుకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (బీఈఎంఎల్) నుంచి ఈ కోచ్‌లను కొనుగోలు చేయనున్నారు. ఈ వారంలోనే హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ, బీఈఎంఎల్ మధ్య అధికారిక ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మూడు కారిడార్లలో మొత్తం 56 రైళ్లు సేవలందిస్తున్నాయి. ఒక్కో రైలుకు మూడు కోచ్‌లు మాత్రమే ఉండటంతో ప్రతిరోజూ ప్రయాణించే దాదాపు 5 లక్షల మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఎల్బీనగర్ – మియాపూర్, నాగోల్ – రాయదుర్గం మార్గాల్లో రైళ్లలో నిలబడటానికి కూడా చోటు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే అదనపు కోచ్‌ల కొనుగోలు అనివార్యంగా మారింది. ఆర్డర్ ఇచ్చిన నాటి నుంచి కేవలం 15 నెలల వ్యవధిలోనే కొత్త కోచ్‌లను సరఫరా చేస్తామని బీఈఎంఎల్ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. గతంలో రద్దీని అధిగమించేందుకు నాగ్‌పూర్ మెట్రో నుంచి కొన్ని కోచ్‌లను లీజుకు తీసుకోవాలని ప్రయత్నించినా, సాంకేతిక కారణాలతో అది ముందుకు సాగలేదు. అయితే, ఇటీవల హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రావడంతో కోచ్‌ల కొనుగోలుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో బీఈఎంఎల్‌కు ఆర్డర్ ఇచ్చే ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. 2015లో సుమారు రూ.1800 కోట్లతో దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ రొటెమ్ సంస్థ నుంచి మెట్రో కోచ్‌లను కొనుగోలు చేశారు. ఇప్పుడు కొత్త కోచ్‌ల తయారీ కోసం హ్యుందాయ్ తమ సాంకేతికతను బీఈఎంఎల్‌కు బదిలీ చేసేందుకు అంగీకరించింది. దేశంలోని అనేక మెట్రో ప్రాజెక్టులకు విజయవంతంగా కోచ్‌లను సరఫరా చేసిన అనుభవం బీఈఎంఎల్‌కు ఉంది. ఈ 60 కొత్త కోచ్‌లు అందుబాటులోకి వస్తే, రద్దీ మార్గాల్లో రైళ్ల ఫ్రీక్వెన్సీ పెరగడంతో పాటు ప్రయాణికులకు సీటింగ్ సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఫలితంగా మెట్రో ప్రయాణం మరింత సౌకర్యవంతంగా, సుఖవంతంగా మారనుంది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

# తెలంగాణ యువతి నవ్య మృతి

ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె నవ్య బీటెక్ పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్య కోసం రెండున్నర సంవత్సరాల క్రితం అమెరికాకు వెళ్లింది. చికాగో రాష్ట్రంలోని రోజ్‌వెల్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ చదువుతోంది. చిన్న కుమార్తె ప్రస్తుతం బీటెక్ అభ్యసిస్తోంది. శనివారం రాత్రి కారులో ప్రయాణిస్తున్న సమయంలో వెనుక నుంచి మరో కారు ఢీకొనడంతో నవ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆమె స్నేహితురాలు ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. ఈ వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. నవ్య పదో తరగతి నల్లగొండలోని ఎంవీఆర్ పాఠశాలలో, ఇంటర్మీడియట్ గీతాంజలి కళాశాలలో, బీటెక్ హైదరాబాద్‌లోని విజ్ఞాన్ కళాశాలలో పూర్తి చేసింది. ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లిన ఆమె కుటుంబ ఆశలను నెరవేర్చుతుందని తల్లిదండ్రులు భావించారు. సొంత భూమి లేకపోయినా ప్రతి సంవత్సరం 10 నుంచి 15 ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ ఇద్దరు కుమార్తెలను చదివించిన తల్లిదండ్రులు నవ్యను అమెరికాకు పంపేందుకు రూ.30 లక్షలు బ్యాంకు రుణం, మరో రూ.20 లక్షలు ప్రైవేట్ అప్పు చేశారు. చేసిన అప్పులు ఇంకా తీరకముందే కుమార్తె మృతి చెందడంతో వారు తల్లడిల్లిపోతున్నారు. నవ్య మృతివార్త తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం స్పందించి అమెరికా నుంచి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి చర్యలు చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# హరిత భాగస్వామ్యానికి భారత్- నార్వే అడుగు

కలిసి ముందుకు సాగుతాయని తెలిపారు. భారత ప్రతిభ, నార్వే సాంకేతికత కలిస్తే శుద్ధ ఇంధనం, గ్రీన్ షిప్పింగ్, బ్లూ ఎకానమీ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. భారత్–యూరప్ వాణిజ్య ఒప్పందంతో వచ్చే పదిహేనేళ్లలో భారీ పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాలు వస్తాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్కిటిక్‌లో భారత పరిశోధనా కేంద్రం 'హిమాద్రి'కి నార్వే సహకారం అందిస్తోందని తెలిపారు. భారత్–నార్వే సంబంధాలను బలోపేతం చేసినందుకు నార్వే అత్యున్నత పౌర పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది రాయల్ నార్వేనియన్ ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను మోదీకి ప్రదానం చేశారు. రాజు హరాల్డ్–ఐదవ వారు ఈ పురస్కారం అందజేశారు. ఇదిలా ఉండగా, మీడియా ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా మోదీ వెళ్లిపోయారని నార్వే మీడియా ప్రతినిధులు విమర్శించారు. దీనిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ ప్రజాస్వామ్యంలో మీడియా ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాయకులపై ఉంటుందని వ్యాఖ్యానించారు.

# కేరళకు సీఎంగా సతీశన్ ప్రమాణ స్వీకారం

ఇతర మిత్రపక్షాలకు కూడా మంత్రివర్గంలో ప్రాధాన్యం కల్పించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య తదితరులు హాజరయ్యారు. తొలి మంత్రి వర్గ సమావేశంలో మహిళలకు వచ్చే నెల పదిహేనునుంచి కేఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని నిర్ణయించారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బందికి గౌరవ భృతి పెంపుతో పాటు వృద్ధుల కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని తీర్మానిం చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఐదు హామీల్లో రెండింటిని వెంటనే అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

# కేబీఆర్ పార్కు చెట్ల నరికివేతకు సుప్రీంకోర్టు స్టే

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైదరాబాద్‌కు కేబీఆర్ పార్కు 'గ్రీన్ లంగ్స్ స్పేస్'గా ఉన్నదని, నగర పర్యావరణ సమతౌల్యానికి ఇది కీలకమని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్‌కు పూర్తి రక్షణ కల్పించాలని, చెట్ల తొలగింపును నిలిపివేయాలని ఆమె కోర్టును కోరారు. ఇదే అంశంపై తెలంగాణ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌కు మార్చి 31న స్టే నిరాకరించడంతో, ఆ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం సుప్రీంకోర్టు ఎకో సెన్సిటివ్ జోన్‌లో చెట్ల నరికివేతపై తాత్కాలిక నిలుపుదల విధించింది. ఫ్లైఓవర్ నిర్మాణ పనుల పేరుతో పర్యావరణానికి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.




# ప్రభుత్వ బ్యాంకులు, బీమా సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు!

**ఖర్చులు తగ్గించుకోవాలని సూచన.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే మీటింగ్‌లు**

**విదేశీ ప్రయాణాలపైనా ఆంక్షలు.. ఎలక్ట్రిక్ కార్లు వాడాలని సూచన**

**పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో పొదుపు చర్యలు**

ఖర్చులను భారీగా తగ్గించుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రభుత్వ బీమా సంస్థలు, ఆర్థిక సంస్థలకు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు చర్యల్లో భాగంగా ప్రయాణాలపై తీవ్ర ఆంక్షలు విధించడంతో పాటు దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసీ) వంటి దిగ్గజ సంస్థలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉద్యోగులకు వర్తించనున్నాయి. కేంద్ర ఆర్థిక సేవల విభాగం జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం.. అత్యవసరమైతే తప్ప అన్ని రకాల సమావేశాలు, సమీక్షలు, సంప్రదింపులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే నిర్వహించాలి. సంస్థల ఛైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల (సీఈఓ) విదేశీ ప్రయాణాల్లో పరిమితి పాటించాలని తెలిపింది. సాధ్యమైనంత వరకు విదేశీ సమావేశాలకు వర్చువల్‌గానే హాజరుకావాలని పేర్కొంది. వీటితో పాటు, ప్రధాన కార్యాలయాలు, బ్రాంచ్ ఆఫీసుల్లో ప్రస్తుతం అద్దెకు వాడుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో వీలైనంత వరకు ఎలక్ట్రిక్ కార్లను ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉద్రిక్తతల వల్ల ఏర్పడే ఆర్థిక ప్రభావాలను తట్టుకునేందుకు.. ఖర్చులను తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని ప్రధానమంత్రి మోదీ గతవారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. పశ్చిమాసియాలో సుదీర్ఘకాలంగా సాగుతున్న ఉద్రిక్తతల వల్ల దేశ ఆర్థిక వృద్ధి మందగించడం, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే భారత కరెన్సీ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఇప్పటికే పలు రాష్ట్రాలు తమ ఉద్యోగులకు వారానికి రెండు రోజులు 'వర్క్ ఫ్రమ్ హోమ్' సౌకర్యాన్ని కూడా కల్పించాయి.

వాయిస్ టుడే

మంగళవారం, మే 19, 2026

# బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి ఆత్మీయ సన్మానం



కరీంనగర్,మే 18(వాయిస్ టుడే): మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై మొదటిసారి కరీంనగర్ కు విచ్చేసిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికు నగర శివారులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వాగతం పలికి భారీ ర్యాలీగా బయలుదేరి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంకు చేరుకున్న కాపు సంఘ నాయకులు,కాంగ్రెస్ నేతలు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సన్మాన సమావేశ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,డిసిసి అధ్యక్షుడు, చొప్పదండి శాసనసభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రామగుండంఅశాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరేపల్లి మోహన్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ,కర్ర రాజశేఖర్,అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి అభినందనలు. 1986-87 లో డిగ్రీ కాలేజీ రాజకీయాల్లో ఉన్నప్పుడు బొమ్మ వెంకన్న, సత్యనారాయణ రావు,వెంకట్ స్వామి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఒక పిల్లర్ లాగ ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల నాయకత్వం మరింత పటిష్ఠంగా ఉండేలా బొమ్మ శ్రీరామ్ కి జిల్లాలో మంచి అవకాశం వచ్చింది.బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నాయకత్వాన్ని బలపరచడానికి మున్నూరు కాపు నాయకాలంతా సహకరించారు.గత 10 సంవత్సరాలుగా సంక్షేమ శాఖ నిర్వీర్యం ఐపోయింది.భవనాల కిరాయి కట్టలేక మెస్ బకాయిలు చెల్లించే పరిస్థితి లేకుండే. ఇప్పుడు ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎప్పటికప్పుడు గ్రీన్ కారిడార్ ద్వారా అద్దెలు చెల్లిస్తున్నాం.మెస్ ఛార్జీలు చెల్లిస్తున్నాం.ప్రభుత్వ పాఠశాలలో విద్య బలోపేతం చేయాలి.ఉన్నత చదువులు చదివిన కుటుంబమే ఉన్నత స్థాయిలో ఉన్నాయని సర్వేలో తేలింది. త్వరలోనే బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం.బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మున్నూరు కాపు సోదరులకు సంక్షేమ కార్యక్రమాలు,ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా కార్యక్రమాలు చేపడతాం.బలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచే కార్యక్రమంలో కోర్టుల వద్ద ఆగిపోయాయి.కేంద్రం వద్ద పెండింగ్ లో ఉంది. బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.గత ప్రభుత్వంలో కుల స్థలాలు మాత్రమే కేటాయించారు. త్వరలోనే కుల భావనలకు నిధులు కేటాయించి జ్యోతిబాపులే ఆత్మగౌరవ భవనాలుగా పూర్తి చేస్తాం. కార్యకర్తలుగా ఈ జిల్లాకు సంబంధించి ముందుకు ఉండాలి.పార్టీ బలోపేతం దిశగా పని చేయాలి.కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కొంత ఇబ్బంది అయినప్పటికీ జిల్లాల్లో అన్ని మున్సిపాలిటీలు కైవసం చేసుకున్నాం.గ్రామ స్థాయి నుండి పార్టీ పటిష్ట పరిచేలా చర్యలు తీసుకుందాం. సమాజంలో వెనుకబడ్డ పేదలకు సహాయం చేసే విధంగా కార్యాచరణ ఉండాలి.జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు,ధాన్యం కొనుగోలు, ఇరిగేషన్ లో జిల్లా అగ్రగామిగా ఉండేలా పనిచేస్తాం.ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు ,సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,గ్యాస్ సబ్సిడీ, నూతన రేషన్ కార్డులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి.మున్నూరు కాపు సామాజిక అభివృద్ధికి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పని చేయాలి అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బొమ్మ వెంకన్న గారి తనయుడు అయిన బొమ్మ శ్రీరామ్ కు మున్నూరు కార్పొరేషన్ పదవిరావడం సంతోషదాయకమని, బొమ్మ వెంకన్న గతంలో బొమ్మకల్ శివారులో మున్నూరు సంక్షేమ హాస్టల్ భవనాన్ని నిర్మించినారని, జనాభా ఎంతయితో ఉంటదో అంతే సమాన హక్కులు కల్పిస్తున్నది ఈ ప్రభుత్వం అని,కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అన్ని కార్పొరేషన్లకు కాస్మోటిక్తోపాటు స్కాలర్షిప్లు మెస్ చార్జీలు కిరాయిలు ప్రతి నెల మొదటి వారంలోని చెల్లించడం జరిగిందన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కులం ఒక బలం బలహీనత అని మున్నూరు కాపు కార్పొరేషన్ ను మా అందరితోపాటు ఒలోపేతం చేయవలసిన అవసరం బొమ్మ శ్రీరామ్ పై ఉంది అని, రాష్ట్ర కార్పొరేషన్ కార్యాలయం హైదరాబాదులోని కోకాపేటలో ఏర్పాటు చేయడం జరుగుతుందని,రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్ళతో చూస్తుందని,కుల గణన ద్వారా ఎవరి ఇస్స ఎంతో తేలాల్సిందే అని,కులగనన దేశానికి రోల్ మోడల్ అని,జనాభా లెక్కలతో పాటు కుల గణన జరగాలని,ఈ సభా వేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నాము.ఇప్పుడు ఇండ్ల లెక్క లెక్కింపు చేస్తున్నారని, ఎంతమంది బీసీల ఇండ్లు ఉన్నాయో లెక్కించాలని అన్నారు.మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ కు జిల్లా కాంగ్రెస్ పక్షాన చొప్పదండి నియోజకవర్గం పక్షాన హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కుటుంబం వారి తండ్రి ఎన్నో దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ వస్తున్నారని,బొమ్మ వెంకన్న అంటే జిల్లాలో తెలియని వారు ఉండరు,వారు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అనునిత్యం శ్రమించే వారని,వారి అడుగుజాడల్లో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఎన్ ఎస్ యు ఐ నుండి యూత్ కాంగ్రెస్ లో పని చేస్తూ హౌస్ ఫెడ్ చైర్మన్గా,నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మున్నూరు కార్పొరేషన్ చైర్మన్ గా కావడం చాలా సంతోషం కరమని,బొమ్మ శ్రీరామ్ వివాదాలకు తావు ఇవ్వకుండా అందరితో కలిసి మెలిసి ఉండేవారని,అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న శ్రీరామ్ భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని కోరుకుంటూ ఉన్నాను అని అన్నారు.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బొమ్మ వెంకన్న కరీంనగర్ నుండి టికెట్ ఆశించి హుస్నాబాద్ కు పోయి ఎన్నోసార్లు ఓటమి చవిచూసి, గెలుపొందినారని,బొమ్మ శ్రీరామ్ ఎన్ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ నుండి మొదలుకొని కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారని, హుస్నాబాద్ కు ఇన్చార్జిగా ఉండే,బొమ్మ శ్రీరామ్ కు మున్నూరు కాపు కార్పొరేషన్ పదవి రావడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చాలా ఉందని,శ్రీరామ్ ను అభినందిస్తూ మున్నూరు కాపు కార్పొరేషన్ కు ప్రభుత్వం అండగా ఉంటుందని, కార్పొరేషన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేదవారికి అండగా ఉండాలని అన్నారు.మక్కాన్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ నేను బొమ్మ శ్రీరామ్ చిన్ననాటి స్నేహితులమని యువజన కాంగ్రెస్లో పని చేశామని, మున్నూరు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని,కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలతో పాటు కులాల వారీగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసి చైర్మన్ లను నియామకం చేసిందని,పార్టీ కోసం నిరంతరం పనిచేసినటువంటి వారికి బాధ్యతలు అప్పగిస్తుందని, శ్రీధర్ బాబు నాయకత్వంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ బలోపేతం అవుతుందని,కాంగ్రెస్ అంటే బొమ్మ వెంకన్న అని,బొమ్మ వెంకన్న అంటే కాంగ్రెస్ పార్టీ అని,కరీంనగర్ కు ఎవరు వచ్చిన ఆయన ఇంటికి వెళ్లి కలిసి భోజనం చేసి వెళ్లాల్సిందే,కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తుంది.బిజెపి,బి ఆర్ ఎస్,బీసీలకు వ్యతిరేకం వాటిని భూస్థాపితం చేయాలని అన్నారు. బొమ్మ శ్రీరామ్ మాట్లాడుతూ ఈరోజు నాకు పదవి రావడం బొమ్మ వెంకన్న యొక్క ఆశీర్వాదమే,ఇవాళ నేను ఈ పదవి గురించి ప్రస్తావనవచ్చినప్పుడు చాలామంది పెద్ద నాయకులు బొమ్మ వెంకన్న గురించి చెప్పడం జరిగింది. బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతున్న వ్యక్తి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇచ్చిన ధైర్యంతో ఇవాళ నేను ముందుకు పోతా ఉన్న,ఇవాళ నా తండ్రి మీద ఒట్టేసి చెబుతున్న కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మున్నూరు కాపు కార్పొరేషన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బొమ్మ వెంకన్న అనేక సేవా కార్యక్రమాల ద్వారా వారి ముద్దుబిడ్డ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా కావడం సంతోషదాయకమని,బీసీ సమస్యల మీద అవగాహన ఉన్నటువంటి శ్రీరామ్ కి పదవి రావడం సంతోషకరమని,ఈ పదవిని సద్వినియోగం చేసుకుని మరింత ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శులు రుద్ర సంతోష్,రహమతు హుస్సేన్,ఆర్టిఏ మెంబర్స్ పడాల రాహుల్,ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,అనుబంధ సంఘాలు,విభాగాల అధ్యక్షులు,కర్ర సత్య ప్రసన్న,ముత్యం శంకర్ గౌడ్,కొరివి అరుణ్ కుమార్,పులి ఆంజనేయులు గౌడ్,మడుపు మోహన్,పత్తి మధుకర్ రెడ్డి,కుంభాల రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,కార్పొరేటర్లు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం

### ::: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



తిమ్మాపూర్,మే 18(వాయిస్ టుడే): ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆశా వర్కర్లు అందించిన వినతిపత్రాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడమే కాకుండా న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు తనవంతు తోడ్పాటునందిస్తానన్నారు.ఇదిలా ఉండగా,ఆశా వర్కర్ల వేతనాలకు 18వేల రూపాయలకు స్థిరీకరిస్తూ ప్రతినెలా ఒకటవ తేదీన చెల్లించాలని ఆ వినతిపత్రంలో ప్రభుత్వాన్ని కోరారు.రాష్టంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నామని,ఇప్పటి వరకు వేతన స్థిరీకరణ చేయని కారణంగా అన్యాయానికి గురవుతున్నామని,18వేలకు వేతనాలు పెంచాలని,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు నేతనాలు పెంచడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశావర్కర్లు కోరారు.అంతేకాకుండా 50 లక్షల ఇన్సూరెన్స్,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు చెల్లించాలని,ఆదివారం సెలవుదినంగా ప్రకటించాలని, పండుగలకు సెలవులు ఇవ్వాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆశాలకు ప్రత్యేకంగా రెస్టు రూములు ఏర్పాటు చేయాలని,ఆశాలకు పనిభారం తగ్గించాలని,పారితోషికం లేని పనులు చేయించకూడదని,ప్రసూతి సెలవులు ఇవ్వాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, పూనమ్ క్లాత్తో కూడిన క్వాలిటీ యూనిఫాం ఇవ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సారిక,తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలు రజిత,ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్,మే 18(వాయిస్ టుడే): నగరంలోని 1వ డివిజన్‌లో డ్రెయిన్ మరియు పైప్‌లైన్ పనులకు, అలాగే 44వ డివిజన్‌లో స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.నగరంలోని ప్రతి డివిజన్‌లో అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరా మరింత మెరుగుపడేలా పైప్‌లైన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే స్మశాన వాటికలో ప్రహరీ గోడ నిర్మాణం ద్వారా భద్రతతో పాటు పరిశుభ్రత కూడా మెరుగుపడుతుందని చెప్పారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేందుకు నగర పాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు,కార్పొరేటర్లు భారీ అపర్ణ జితేందర్ మరియు పొన్నం లక్ష్మి మొండయ్య అధికారులు ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆస్తిని కాజేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్న వెంకటేశ్ పై చర్యలు తీసుకోండి : వేల్పుల రాధమ్మ

### ::: కలెక్టర్ కు విన్నపం




గంగాధర,మే18(వాయిస్ టుడే): పిల్లలు లేరని చేరదీసిన మరిది కొడుకు ఆస్తిపై కన్నేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ చంపుతాను అని అనుదినం బెదిరిస్తున్నాడని కావున అతనిని తన ఇంటి నుండి వెళ్లగొట్టి తనకు న్యాయం చేయాలని ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన వేల్పుల రాధమ్మ కలెక్టర్ ను కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా వేల్పుల రాధమ్మ మాట్లాడుతూ నా భర్త వేల్పుల వేల్పుల బాలయ్య ఐదేళ్ల క్రితం మరణించారు.మాకు సంతానం లేకపోవడంతో మా మరిది పెద్ద కొడుకు వేల్పుల వెంకటేష్ ను మానవత్వంతో మా ఇంట్లో ఆశ్రయం కల్పించాను.కానీ ప్రస్తుతం అదే వ్యక్తి నా ప్రాణాలకు ముప్పుగా మారడం అత్యంత బాధాకరం.గత నెల రోజుల క్రితమే ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో భయాందోళనలకు గురి చేస్తున్నాడు. వేల్పుల వెంకటేష్ మీకు పిల్లలు లేరు ఇది మా తాతల ఆస్తి అంటూ నా ఇల్లు,భూమి తన పేరున రాయమని నిరంతరం మానసికంగా వేధిస్తూ, దుర్భాషలాడుతూ,బెదిరింపులకు పాల్పడుతున్నాడు.అంతే కాకుండా నాపై ప్రాణాంతక దాడికి కూడా ప్రయత్నించాడు.నా భర్త జీవించి ఉన్న సమయంలో అతని కుటుంబ అవసరాల కోసం తీసుకున్న లక్షల రూపాయల అప్పులను ఇప్పటివరకు చెల్లించకపోవడంతో,ఆ అప్పుల భారాన్ని నేను ఇతరుల వద్ద అప్పులు తెచ్చి తీర్చాల్సి వచ్చింది.చివరకు అప్పుల ఒత్తిడిని తట్టుకోలేక సుమారు సంవత్సరన్నర క్రితం నా భూమిని అమ్ముకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం భూమిని ఎందుకు అమ్ముకున్నావు అంటూ నన్ను చంపేస్తా అని బహిరంగంగా బెదిరిస్తున్నాడు.అలాగే నా వద్ద భూమి కొనుగోలు చేసిన ముసుకు లక్ష్మి కుటుంబాన్ని,మా మరిది కొడుకు వేల్పుల శ్రీనివాసు కుటుంబానికి కూడా హానిచేస్తానని హెచ్చరిస్తున్నాడు.ఊరిలో కొంతమందిని ప్రేరేపించి నా మీద దాడి చేయించే ప్రయత్నాలు చేస్తున్నాడనే భయాందోళనలు మరింత పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మాత్రమే కాకుండా వేల్పుల శ్రీనివాసు కుటుంబానికి, భూమి కొనుగోలు చేసిన ముసుకు లక్ష్మి కుటుంబానికి కుడా తీవ్రమైన ప్రాణహాని ఏర్పడింది.ఏ క్షణంలోనైనా అవాంఛనీయ ఘటన జరిగే ప్రమాదం ఉంది.కావుననాకు మరియు సంబంధిత కుటుంబాలకు తక్షణ పోలీసు రక్షణ కల్పించాలి,వేల్పుల వెంకటేష్ ను నా ఇంటి నుంచి వెంటనే పంపిచే విధంగా చర్యలు తీసుకోవాలి.అతని బెదిరింపులు, దాడీ ప్రయత్నాలు,ప్రాణహాని హెచ్చరిక కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని కన్నీరు పెట్టుకున్నారు.




# భూమి కబ్జా యత్నంపై కలెక్టర్‌కు బాధితురాలి ఫిర్యాదు

కరీంనగర్,మే 18(వాయిస్ టుడే): జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గిరవేన కొమురమ్మ తన సొంత స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 3972/2025కు సంబంధించిన తన సొంత భూమిలో ఆత్మకూరు రాజయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులు అక్రమంగా ప్రవేశించి గోడ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సహకారంతో ఈ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిపారు.ఈ వివాదంపై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించగా,హుజూరాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఐఏ నెం.7605/2026, ఓఎస్ నెం.950/2026 కేసుల్లో తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసిందని పేర్కొన్నారు. అయినప్పటికీ కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా ప్రత్యర్థులు గోడ నిర్మాణాన్ని కొనసాగిస్తూ తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక పోలీసులకు కోర్టు ఉత్తర్వులు సమర్పించినప్పటికీ సరైన రక్షణ కల్పించడం లేదని,తప్పుడు కేసులతో వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ,అక్రమ నిర్మాణాన్ని తొలగించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# వాకింగ్, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం.. సుఖమైన జీవితం

### సీఐ రంజిత్ రావు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మే-18 వాయిస్ టుడే : ప్రతిరోజూ వాకింగ్ చేయడం, యోగాసనాలు వేయడం ద్వారా శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన “వన్ కే రన్” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఈ సందర్భంగా సిఐ రంజిత్ రావ్ ఎస్సై చంద్రకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ లు మాట్లాడుతూ, ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.మన జీవితంలో ఉన్న 24 గంటల్లో కనీసం ఒక గంట సమయాన్ని ఆరోగ్యానికి కేటాయించాలని వారు సూచించారు. ప్రతిరోజూ నడక, యోగా, వ్యాయామం వంటి అలవాట్లు చేసుకుంటే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని తెలిపారు. ముఖ్యంగా యువత మొబైల్ ఫోన్లు, ఒత్తిడి జీవనశైలికి దూరంగా ఉండి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే ఆహారపు అలవాట్ల విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పోషకాహారం, ముఖ్యంగా ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుందని చెప్పారు. సరైన ఆహారం, నిత్య వ్యాయామం ఉంటే అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అయిల రమేష్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్, సీనియర్ క్రీడాకారులు అమిరిశెట్టి తిరుపతి, కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న బైరగోని రవీందర్, యూనివర్సిటీ అథ్లెటిక్స్ క్రీడాకారుడు చొప్పరి సుమన్, కౌన్సిలర్ లు , వ్యాయామ ఉపాధ్యాయులు, వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# డిసిసి కార్యాలయంలో జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ అత్యవసర సమావేశం

## మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరు



కరీంనగర్,మే 18(వాయిస్ టుడే): జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అధ్యక్షతనడిసిసి కార్యాలయంలో జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,డిసిసి అధ్యక్షులు,చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లాకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు.సమావేశంలో భాగంగా ప్రధానంగా వరి ధాన్యం కొనుగోలు,కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సర్,మంచినీటి సమస్య తదితర అంశాలపై చర్చించారు. సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ నేతలు క్రియాశీలకంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని,ఐకెపి సెంటర్ల వద్ద తాలు,తప్పా పేరుతో తరుగు లేకుండా కొనుగోలు జరిగేలా కాంగ్రెస్ శ్రేణులు పర్యవేక్షించాలని, రైస్ మిల్లర్ల,దళారుల మోసాలను అరికట్టడంలో చొరవ చూపడంతో పాటు జిపిఎస్ విధానం వల్ల లారీల కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులను స్థానిక శాసనసభ్యులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై నియోజకవర్గ ఇంచార్జులు,కో-ఆర్డినేటర్లు,జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కరీంనగర్ జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపినారు,ఎస్ఐఆర్ పేరుతో సెక్యులర్ ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని,ప్రజలు తమ ఓటు విషయంలో జాగ్రత్తగా ఉండాలి పేర్కొన్నారు.పీసీసీ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బిఎల్ఏ-2 (బూత్ లెవెల్ ఏజెంట్)ల నియామకం వెంటనే పూర్తి చేసి, నియమించిన బీఎల్ఏల పేర్లను ప్రతి నియోజకవర్గం నుండి డిసిసి ద్వారా జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని,బీఎల్ఏల ద్వారా స్థానికంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహాయం చేయాలని ఆదేశించారు.ఈ వేసవి కాలంలో అధిక ఎండల ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం, పార్టీ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది,గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందని,నియోజకవర్గాల వారీగా తాగునీటి సమస్యపై కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్పొరేటర్లు,సర్పంచ్‌లు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరినారు,ప్రజలు,మూగజీవుల కోసం ముఖ్య కూడళ్లు,బస్టాండ్లు, ఆసుపత్రుల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులు అంజన కుమార్ మాట్లాడుతూఅపార్టీ మరియు నామినేటెడ్ పదవుల నియామకంలో పార్టీలో మొదటి నుండి క్రియాశీలంగా పని చేస్తున్న వారికి గుర్తింపు ఇవ్వాలని,నామినేటెడ్ పదవులు, పార్టీ పదవుల నియామకంలో పార్టీ నిర్ణయించిన విధంగా కనీసం మూడు సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతున్న వారికి అవకాశం కల్పించాలనే అంశాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని, కష్టకాలంలో పార్టీ వెన్నంటి ఉన్న కార్యకర్తలకు న్యాయం జరిగేలా అధిష్ఠానం ప్రత్యేక శ్రద్ధ చూపాలని సమావేశం ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్,కోడూరు సత్యనారాయణ గౌడ్,హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్,అనుబంధ సంఘాల అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, ఎండి తాజుద్దీన్,పులి ఆంజనేయులు గౌడ్,బోనాల శ్రీనివాస్, మడుపు మోహన్,మాజీ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్లు వరాల నరసింగం,ఆకుల నందిని ఉదయ్, టేల భూమయ్య,నాయకులు కంకణాల అనిల్ కుమార్,ఎస్.ఎ మోసీన్,అహ్మద్ అలీ,అబ్దుల్ రెహమాన్,వీర దేవేందర్ పటేల్,పెంట శేఖర్,గూడెపు సారంగ పాణి పాల్గొన్నారు.

# 26న మహాధర్నాను జయప్రదం చేయండి

## ఎల్హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందర్ నాయక్



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా మే18 : నవాబుపేట్ మే 26వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కులో లంబాడి హక్కుల పోరాట సమితి(ఎల్హెచ్‌పిఎస్) ఆధ్వర్యంలో నిర్వహించే"చలో హైదరాబాద్ మహా ధర్నాను"జయప్రదం చేయాలని ఎల్హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందర్ నాయక్ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని బంజారా భవన్ లో ఎల్హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్(కరపత్రం) ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విస్లావత్ చందర్ నాయక్ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చందర్ నాయక్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లంబాడ సోదరులందరూ"మా తాండలో మా రాజ్యం"సాధించిన స్ఫూర్తితో,మన హక్కుల సాధనకై మరో పోరాటానికి సిద్ధం కావాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో ఎస్టీలకు ఇచ్చిన 12హామీలను వెంటనే అమలు చేయాలని,ఎస్టీలకు ప్రకటించిన మూడు కార్పొరేషన్లలో భాగంగా"సంత్ సేవాలాల్ మహారాజ్ కార్పొరేషన్"ఏర్పాటు చేసి,తక్షణమే రూ.500కోట్లు కేటాయించాలని,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి హామీ ఇచ్చిన విధంగా రూ.6లక్షలు మంజూరు చేయాలని,రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీలకు వెంటనే మంత్రి పదవి కేటాయించాలని,నూతనంగా ఏర్పడిన తాండ గ్రామ పంచాయతీలకు బిల్డింగులను మంజూరు చేస్తూ,ప్రత్యేక గ్రాండ్లను విడుదల చేయాలని, లంబాడీల ఆత్మగౌరవ హక్కుల సాధనకై ఈనెల 26న హైదరాబాదులో తలపెట్టిన మహా ధర్నాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బంజారా సోదరులందరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,సర్పంచులు సేవ్య నాయక్,లింబ్య నాయక్,ఎల్హెచ్‌పిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు శంకర్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు తులసి రామ్ నాయక్,ఎస్టీ సెల్ జాను నాయక్,మాజీ ఎంపిటిసి రాజు,మాజీ సర్పంచులు రాములు నాయక్,లక్ష్మణ్ నాయక్,భగవాన్ నాయక్,ఎల్హెచ్‌పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంగేష్ నాయక్,ఉపసర్పంచులు చందర్ నాయక్,తావుర్య నాయక్,రంగా నాయక్,బాబు నాయక్,రవి నాయక్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా పర్యాటక వారోత్సవాలు

## రూ. 5 కోట్లతో కళాశాల బలోపేతానికి మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక ప్రకటన




వాయిస్ టుడే ఝరాసంగంమే18 : జహీరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద గల స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థలో పర్యాటక వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి వారోత్సవాలను లాంఛనంగా ఆరంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జహీరాబాద్ ఇంచార్జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి జూపల్లి ప్రారంభించారు. అదే విధంగా కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ, ఎంబీఏ కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించారు. అలాగే పర్యాటక శాఖ రూపొందించిన టూరిస్ట్ గైడ్ పోస్టర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావును సెట్విన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సభలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ.సుదీర్ఘకాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎం సంస్థను పునః ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ. 5 కోట్లు మంజూరు చేయనున్నట్లు కీలకంగా ప్రకటించారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించేందుకు దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేద విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా ఉండేందుకు వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో ప్రపంచం ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉన్నాయని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటే పర్యాటక, ఆతిథ్య--హాస్పిటాలిటీ రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు కేవలం కోర్సులకు మాత్రమే పరిమితం కాకుండా భాషా నైపుణ్యాలు, ముఖ్యంగా విదేశీ భాషలను నేర్చుకోవాలని సూచించారు. ఉపాధి అవకాశాల విషయంలో తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగా రెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ ఁ కోహీర్ మున్సిపల్ చైర్మన్లు యునూస్, అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# యాదవ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకం అనంతరం మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఎం. రఘునాథ్‌యాదవ్

శేరిలింగంపల్లి, మే 18 (వాయిస్ టుడే): యాదవ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియ మితులైన సందర్భంగా ఎం. రఘునాథ్ యాదవ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం మరియు శాస నసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, రఘునాథ్ యాదవ్‌కు అభి నందనలు తెలియజేసి, నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ తన మార్గదర్శకత్వం మరియు శుభాకాంక్షలు అందజే శారు. ఇందుకు స్పందించిన రఘునాథ్ యాదవ్ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తనపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ యాదవ్ సమాజ అభ్యున్నతి, సంక్షేమం కోసం పూర్తి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. అలాగే యాదవ్ కోఆపరేటివ్ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వం మరియు పార్టీ సీనియర్ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ ఆశయాలను నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తూ, యాదవ్ సమాజ ప్రగతి మరియు సాధికారతకు తన వంతు సేవలను అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



కరీంనగర్, మే 18(వాయిస్ టుడే):జిల్లా కేంద్రంలోని డా. బిఆర్ అంబేద్కర్ ప్రయాణ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహానికి మానకొండూర్ శాసనసభ్యులు,ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం,మానకొండూర్ మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.



# బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని సన్మానించిన మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు

జమ్మికుంట మే 18 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సహాకార కార్పొరేషన్ చైర్మన్ గా మున్నూరు కాపు ముద్దుబిడ్డ కరీంనగర్ పట్టణానికి చెందిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకం అయి, సోమవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రము లోని పద్మ నగర్ లో గల ఇందిరా గార్డెన్స్ లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో జమ్మికుంట మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపుల ఐక్య తకు, సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, జమ్మికుంట అర్బన్ అధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సాయిని రవి, పొనగంటి రవీందర్, ఏబుషి ఓదెలు, మర్రి తిరుపతి, సీనియర్ రిపోర్టర్ ఏబూసి సంపత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి అభినందనలు తెలిపిన వొడితల ప్రణవ్

**డైరెక్టర్లలో హుజురాబాద్ కి అవకాశం ఇవ్వండి..**

**మున్నూరు కాపుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..**

**కరీంనగర్ ఆత్మీయ అభినందన సభలో హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

హుజురాబాద్ మే 18 (వాయిస్ టుడే): కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు ఇస్తూ,రాష్ట్రంలో ఒకేసారి 11 కార్పొరేషన్ చైర్మెన్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున కరీంనగర్ పట్టణంలోని ఇందిరా(డీసీసీ) భవన్ లో ఇటీవల మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మెన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తి అభినందన సభకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామ్ చక్రవర్తికి మా కుటుంబానికి చాలా దగ్గరి వ్యక్తి ఆయనకు ఈ పదవి రావడం సంతోషమని, మున్నూరు కాపుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,డైరెక్టర్ల జాబితాలో హుజూరాబాద్ ప్రాంతానికి కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,సుడ చైర్మెన్ నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మల్లేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్,మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ,ఆరేపల్లి మోహన్,అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,మున్సిపల్ చైర్మెన్ లు,మార్కెట్ కమిటీ చైర్మెన్ లు,కార్పొరేటర్లు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: వేములవాడ ఆర్డిఓ కుమారి

## కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల తనిఖీ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 18 : రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం సేకరిస్తుందని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వేములవాడ ఆర్డిఓ కుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం బోయినపల్లి మండల కేంద్రం లోని రైతులవేదికలో వరి ధాన్యం ను మండలం లోని రైస్ మిల్లులను ఆర్డీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం, రవాణా ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. వర్షాల సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్,ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,ఆర్ ఐ మనోజ్ కుమార్ లు ఉన్నారు

# రైతుల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యం

## చీకటాయిపాలెం ఐకెపి సెంటర్లో గన్నిబస్తాల కొరత లేదు



తొర్రూరు, మే18 వాయిస్ టుడే : రైతుల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని చీకటాయపాలెం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి,పొడకంటి సరస్వతి శేఖర్ లు అన్నారు. చీకటాయిపాలెం గ్రామంలో గత రెండు రోజులుగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐకెపి సెంటర్ నిర్వహణపై చేస్తున్న అసత్యపు ఆరోపణలపై గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ స్పందిస్తూ... సోమవారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. అనంతరం వారు సంయుక్తంగామాట్లాడుతూ....గ్రామంలోని కొనుగోలు సెంటర్లో గన్ని బస్తాల కొరత లేదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలనే రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి లా ఆదేశానుసారం తొర్రూర్ మండలంలో మన గ్రామానికి అధికంగా లారీలు రావడం మూలంగా పదివేల బస్తాలు కాంటాలు నిర్వహించి మిల్లులకు తరలించడం జరిగింది. మిల్లులోకి తరలించిన అన్ని బస్తాలలో ఏ ఒక్క రైతుకు కూడా కట్టింగ్ లేకుండా అన్లోడ్ జరిగిందని అన్నారు.రెండు రోజుల క్రితమే మరల పదివేల గన్ని బస్తాలు అందుబాటులోకి తేవడం జరిగింది. వీటిని కూడా సీరియల్ ప్రకారమే కాంటాలు నిర్వహించి ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్చార్జికి సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా సీరియల్ ప్రకారమే కొంతమంది రైతులకు సర్పంచ్ తానే దగ్గరుండి ఏ గొడవలు లేకుండా గన్ని సంచులు ఇప్పియడం జరిగింది. కావాలనే టీఆర్ఎస్ పార్టీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని,ప్రతి విషయాన్ని పార్టీ పరంగా చూడకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని అన్నారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు బూరుగుల దస్తగిరి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో సెంటర్లలోకి ఒక్క లారీ కూడా రాలేని సందర్భంలో రైతుల సొంతంగా ట్రాక్టర్లు మాట్లాడుకుని మిల్లులోకి వెళ్తే, మిల్లర్లు ఒక ట్రాక్టర్ కి పది నుంచి 20 బస్తాలు కటింగ్ అవుతున్నాయని రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఆరోజు కనీసం రైతుల పక్షంలో ఒక్క టిఆర్ఎస్ నాయకులు కూడా మాట్లాడలేదు కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి సెంటర్ కి ప్రభుత్వమే లారీలను పంపిస్తున్న, లారీలు రావట్లేదని అబద్ధపు మాటలు మాట్లాడడం, గన్ని బస్తాలు ఉన్న లేవని చెప్పడం రైతులు ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా ఈ చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిన్నాల వేణు, వార్డు సభ్యులు వేల్పుగొండ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె దయాకర్, వేల్పుగొండ చిన్న వెంకన్న,తండు యాకయ్య,సింగం దామోదర్, వేల్పుగొండ ఉప్పలయ్య, కొండ లింగయ్య, రైతులు కొండ కొమురయ్య,కొండ శ్రీశైలం, బూర్గుల దేవదానం, జీడిగంటి సోమయ్య, వేల్పుగొండ వెంకట్నర్సు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన-2027లో ఖచ్చితత్వం,పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోలికెరీ

## హనుమకొండలో క్షేత్రస్థాయిలో నమోదు ప్రక్రియ పరిశీలన



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: జనగణన--2027 ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోలికెరీ సూచించారు. సోమ వారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయితో కలిసి హనుమకొండలోని ఎక్సైజ్ కాలనీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న హౌస్ లిస్టింగ్,డిజిటల్ మ్యాపింగ్,గృహాల నమోదు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటికి వెళ్లి సేకరిస్తున్న వివరాలను సమీక్షించారు. కుటుంబ సభ్యుల వివరాలు,నివాస గృహాల సమాచారం,ప్రాంతాల వారీ నమోదు విధానం,డిజిటల్ పరికరాల వినియోగం తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏ ప్రాంతానికి చెందిన సమాచారం ఆ ప్రాంతానికి సంబంధించిన కుటుంబాల ఆధారంగా ఖచ్చితంగా నమోదు కావాలని పేర్కొన్నారు. జనగణనలో నమోదు చేసే ప్రతి సమాచారం దేశ ప్రణాళికా రూపకల్పనకు కీలకమని తెలిపారు. అందువల్ల వివరాల నమోదు సమయంలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పూర్తి సమాచారం సేకరించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సమగ్రంగా నమోదు కావాలని,ఎలాంటి పొరపాట్లు లేదా సమాచార లోపాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లు పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని,డిజిటల్ మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. జనగణన ప్రక్రియ విజయవంతానికి ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి మాట్లాడుతూ జిల్లాలో జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. సిబ్బందికి క్షేత్రస్థాయిలో శిక్షణ అందిస్తూ డిజిటల్ మ్యాపింగ్,గృహాల నమోదు ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సత్యనారాయణ రెడ్డి,హనుమకొండ ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,మున్సిపల్ అధికారులు బిర్రు శ్రీను,జనగణన విభాగ సిబ్బంది,ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన డేటా అద్దంలా ఉండాలి

## ప్రతి కుటుంబ వాస్తవ వివరాలను నమోదు చేయాలి

## రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి

## హనుమకొండలో జనగణన పురోగతిపై సమీక్ష సమావేశం





హనుమకొండ,వాయిస్ టుడే: జనగణనలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర వివరాలు, వాస్తవ పరిస్థితులను ఖచ్చితంగా నమోదు చేయాలని రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాలసీలు, అభివృద్ధి ప్రణాళికలు, రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వంటి కీలక అంశాలకు జనగణన డేటా ఆధారమవుతుందని ఆమె పేర్కొన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో జరుగుతున్న జనగణన పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్లు,డీఆర్వోలు,ఆర్డీవోలు,తహసిల్దార్లు,ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతి హోళికేరి మాట్లాడుతూ జనగణన ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అత్యంత కీలక ప్రక్రియ అని తెలిపారు. ఒకసారి సేకరించిన డేటా దశాబ్దాల పాటు ప్రభుత్వ నిర్ణయాలపై ప్రభావం చూపుతుందని చెప్పారు. అందువల్ల ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి ఇంటి, ప్రతి కుటుంబ వివరాలు నమోదు చేయాలని సూచించారు. "సెన్సస్‌ను 'మదర్ ఆఫ్ ఆల్ సర్వేస్'గా పరిగణిస్తారు. గ్రామాలు,పట్టణాల్లో ప్రజల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా డేటా అద్దంలా ఉండాలి" అని ఆమె అన్నారు. ప్రజల జీవన పరిస్థితులు,మౌలిక వసతులు,కుటుంబ సభ్యుల వివరాలు తదితర అంశాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. ప్రస్తుతం జనగణన ప్రక్రియలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రతి ఇంటిని మ్యాపింగ్ చేసి వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు. హెచ్ఎల్బీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్)ల వారీగా డేటా సేకరణపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 19 చివరి గడువుగా నిర్ణయించామని.. ఫేజ్-1,ఫేజ్-2లో ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లు డేటా సేకరణ చేపడతారని తెలిపారు. రిజర్వ్ ఎన్యుమరేటర్లకు కూడా అవసరమైన శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో జనగణన సమయంలో ఏ ఇల్లు మిస్ కాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలోని 14 మండలాల్లో జనగణన ప్రక్రియ వేగంగా కొనసాగుతోందన్నారు. ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామని,ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కూడా జిల్లాలో కొనసాగుతున్న జనగణన పురోగతి,ఎన్యుమరేటర్ల సంఖ్య, డేటా సేకరణపై వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు,గణాంక శాఖ అధికారులు,ప్రణాళిక విభాగం సిబ్బంది,రెండు జిల్లాలకు చెందిన తహసిల్దార్లు పాల్గొన్నారు.

### రాష్ట్ర జనగణన డైరెక్టర్‌ను కలిసిన జిల్లా కలెక్టర్

జనగణన--2027 ప్రక్రియ పరిశీలన నిమిత్తం హనుమకొండ జిల్లాకు వచ్చిన రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరిని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హరిత కాకతీయ హోటల్‌లో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర జనగణన డైరెక్టర్‌కు జ్ఞాపికను అందజేశారు.

# మేడ్చల్ జిల్లా 10వ తరగతి టాపర్ భౌరంపేట్ విద్యార్థి లక్ష్మీనారాయణను అభినందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ మే 18(వాయిస్ టుడే ) ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో మేడ్చల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ పాఠశాల విద్యార్థి లక్ష్మీనారాయణ మరియు దుండిగల్ మండల్ ద్వితీయ స్థానం వచ్చిన గాగిల్లపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శైలజను ఈరోజు బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద వారిని అభినందిస్తూ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జిల్లా టాపర్‌గా నిలవడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో మరింత కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థిని ఈ స్థాయికి తీసుకురావడంలో కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, భిక్షపతి గౌడ్ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఆనందకరమని, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భౌరంపేట్ మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , నాచారం మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయపురి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ సతీష్



నాగార్జునసాగర్ మే 18 వాయిస్ టుడే : నాగార్జునసాగర్ విజయపురి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ సతీష్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇదే పోలీస్ స్టేషన్లో పదవి బాధ్యతలు నిర్వహించిన ముత్తయ్య ఎస్పీ ఆఫీసుకు వేకెన్సీ ఇన్ రిజర్వ్ గా వెళ్లారు. ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన సతీష్ గతంలో దేవరకొండ పిఎస్ లో విధులు నిర్వహించారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.



# అవినీతి నిరూపిస్తే దేనికైనా సిద్ధం!

## ::: సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-18వాయిస్ టుడే : అవినీతిని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అసత్య ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయంలో సభ్యులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, తనపై రాజకీయ కక్షతోనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, సీడ్స్ అమ్మకాల వ్యవహారంలో తనపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అవి రాజకీయ కుట్రలో భాగమేనని తెలిపారు. గత పదమూడు సంవత్సరాలుగా రైతు సేవలో కొనసాగుతూ, మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందానని, రాజకీయంగా ఎదుర్కోలేక తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించకపోతే పరువు నష్టం దావా వేస్తానని, ఇప్పటికే న్యాయ సలహాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీడ్స్ విక్రయాలకు సహకార సంఘానికి ఎలాంటి సంబంధం లేదని, ఈ వ్యవహారంపై విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ అధికారులు విచారణ చేపట్టి తనను నిర్దోషిగా తేల్చారని తెలిపారు.ఒక రైతు వద్ద సీడ్ విక్రయించి డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దామని శ్రీనివాస్ పేర్కొన్నారు. గతంలో ఏడు కోట్ల రూపాయల స్థాయిలో ఉన్న సంఘాన్ని ప్రస్తుతం నలభై కోట్లకు తీసుకువచ్చామని, ఆడిట్ సి గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్ స్థాయికి తీసుకెళ్లామని వివరించారు. సంఘం ప్రస్తుతం ఇరవై ఐదు లక్షల లాభాల్లో ఉందని, రైతులకు డెబ్బై ఐదు లక్షల వాటా ధనము పంపిణీ చేశామని తెలిపారు. రెండు కోట్ల నష్టం జరిగిందన్న ఆరోపణలను కూడా నిరూపించాలని సవాల్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూర్బన్ నిధుల వినియోగంలో లోపాలు జరిగాయని ఆరోపిస్తూ, రైతులకు ఉపయోగపడే గోదాములు, షెడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. జిల్లాలోని ఇరవై సంఘాల్లో సుల్తానాబాద్ సంఘానికి ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ లు కూకట్ల ఓదెలు, సుగుణాకర్, బండ గోపాల్, లచ్చయ్య, కమలమ్మ, గెల్లు పద్మ, సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, మహమ్మద్ రఫీక్ పాల్గొన్నారు..

# హత్య కేసులో సంచలన తీర్పు

## పది మంది నిందుతులకు యావజ్జీవకారాగార(జీవిత ఖైదు) శిక్ష.

## నేరం చేస్తే శిక్షలు తప్పవు,శిక్షలతోనే సమాజంలో మార్పు.

## జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 18 : బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన హత్య కేసులో పది(10) మంది నిందుతులకు యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష,ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమాన విధించినట్లు సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధాననాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

### కేసు వివరాలు....

బోయినపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన తునికి లక్ష్మీనారాయణకి ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు అయినటువంటి మహేష్ అదే గ్రామానికి చెందిన బొంగానీ పరిశరాములు యొక్క కూతురు ఒకరికొకరు ప్రేమించుకున్నారు.ఇట్టి విషయం నచ్చని అమ్మాయి వాళ్ళ కుటుంబ సభ్యులు మరియు బంధువులు( పది మంది) కలిసి అబ్బాయి వల్ల ఇంటి మీదకి గొడవకి పోయి అబ్బాయి కుటుంబ సభ్యులను కట్టెలతో రాడ్ లతో మరియు చేతులతో కొట్టగా అబ్బాయి తండ్రి అయినటువంటి తునికి లక్ష్మీనారాయణకి బాగా గాయాలు అయ్యి చనిపోయాడు.ఇట్టి కేసులో మృతిని భార్య అయిన తునికి విజయ పిర్యాదు మేరకు బోయినపల్లి ఎస్.ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి పది మంది నిందుతులను రిమాండ్ కి తరలించారు. అప్పటి వేములవాడ రూరల్ సీఐ నవీన్ కుమార్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సరేష్ కుమార్ , రాజేంద్ర ప్రసాద్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 20 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు.శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో 10 మంది నిందుతులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్, అప్పటి ,ప్రస్తుత సి.ఐ లు నవీన్ కుమార్, శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, బోయినపల్లి ఎస్ ఐ రమాకాంత్,కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ సరేష్ , రాజేంద్ర ప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

వాయిస్ టుడే

మంగళవారం, మే 19, 2026

# బక్రీద్ పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించాలి

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం..**

**పోలీస్ కమిషనర్ సీపీ సన్‌ప్రీత్ సింగ్**

**హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులు,పీస్ కమిటీ సభ్యులతో సమావేశం**



హనుమకొండ, వాయిస్ టుడే: త్వరలో జరగనున్న బక్రీద్ పండుగను శాంతియుతంగా,పరస్పర గౌరవ భావాలతో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని వరంగల్ సిటీ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ఐడీఓసీలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి అధికారులు,పీస్ కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగకు సంబంధించి శాంతిభద్రతల చర్యలు,పారిశుద్ధ్య నిర్వహణ,తాగునీటి సరఫరా,విద్యుత్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ,ఈద్గాల వద్ద ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. మసీదులు, ప్రార్థనా స్థలాలు,ఈద్గాల పరిసరాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సీపీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వరంగల్, హనుమకొండ నగరాల్లో అన్ని పండుగలను ప్రజలు సామరస్యంతో జరుపుకుంటారని, అదే స్ఫూర్తితో బక్రీద్ పండుగను కూడా ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ప్రతి మతానికి సంబంధించిన భావోద్వేగాలను గౌరవించడం పోలీసు శాఖ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా పరస్పర సహకారంతో వ్యవహరించాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా బలికి ఉపయోగించే జంతువులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పశువుల వ్యర్థాలను రోడ్లపై వేయకుండా పరిశుభ్రత పాటిస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు,మత విద్వేషాలను రెచ్చగొట్టే సందేశాలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈద్గాల వద్ద తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎవరూ మనోభావాలు దెబ్బతినకుండా పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని కోరారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు, పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబాని ఖుస్రో పాషా,డీసీపీలు,అదనపు కలెక్టర్లు,జిల్లా అధికారులు,శాంతి కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఐఐసీటీ ఉద్యోగ పరీక్షలో హైటెక్ మాల్‌ప్రాక్టీస్ రాకెట్ బట్టబయలు.. 12 మంది అరెస్ట్



నాచారం (వాయిస్ టుడే): మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన సిఎస్ఐఆర్--ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (CSIR-IICT) ఉద్యోగ నియామక పరీక్షలో సంఘటిత మాల్‌ప్రాక్టీస్ రాకెట్‌ను నాచారం పోలీసులు ఛేదించారు. అత్యాధునిక రహస్య ఎలక్ట్రానిక్ పరికరాల సహాయంతో పరీక్షలో అక్రమాలకు పాల్పడుతున్న 12 మంది అభ్యర్థులను పోలీసులు అరెస్ట్ చేసి భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మే 17న స్నేహపురి కాలనీలోని సెయింట్ పియస్ ఎక్స్ డిగ్రీ, పీజీ అండ్ ఎంబీఏ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంఎటీఎస్) పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షలో కొంతమంది అభ్యర్థులు అనుమానాస్పదంగా ప్రవర్తించడం గుర్తించారు. వెంటనే నాచారం పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిఎస్ఐఆర్-ఐఐసీటీ అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. మొదట మందీప్ అనే అభ్యర్థి వద్ద రహస్య ఎలక్ట్రానిక్ పరికరాలు బయటపడగా, అనంతర విచారణలో మొత్తం 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారి నుంచి మైక్రో, నానో ఇయర్‌ఫోన్లు, స్పై జీఎస్ఎం కమ్యూనికేషన్ పరికరాలు, మార్పు చేసిన మొబైల్ ఫోన్లు, సిమ్ ఆధారిత రహస్య కమ్యూనికేషన్ పరికరాలు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో అరెస్టు అయిన వారిలో పలువురు హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులుగా గుర్తించారు. వీరు హర్యానాలోని "మైండ్ క్యూ టైపింగ్" సంస్థ ద్వారా శిక్షణ పొందినట్లు, బయట ఉన్న హ్యాండ్లర్ల సహాయంతో ప్రశ్నాపత్రాలను స్కాన్ చేసి సమాధానాలు అందుకుంటూ పరీక్షలో మోసానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో అభ్యర్థుల నుంచి రూ.1 లక్ష నుంచి రూ.8 లక్షల వరకు వసూలు చేసిన ఆర్థిక లావాదేవీల అంశాలు కూడా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. పోలీసుల విచారణలో అభ్యర్థులు చెవుల్లో మైక్రో స్పై ఇయర్‌ఫోన్లు దాచుకోవడం, శరీరానికి రహస్య కమ్యూనికేషన్ పరికరాలను అమర్చుకోవడం ద్వారా పరీక్షలు రాసినట్లు గుర్తించారు. కొందరు అభ్యర్థులు ప్రశ్నాపత్రాలను మార్పు చేసిన మొబైల్ పరికరాల ద్వారా బయట ఉన్న హ్యాండ్లర్లకు పంపగా, అక్కడి నుంచి సమాధానాలు తిరిగి పంపించి వాటిని వినిపించే విధానాన్ని అనుసరించినట్లు వెల్లడైంది. ఈ ఘటనపై నాచారం పోలీసులు కేసు నంబర్ 242/2026గా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తెలంగాణ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టంతో పాటు భారతీయ న్యాయ సంహిత (BNS)లోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని, కేసు మల్కాజ్‌గిరి కమిషనరేట్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ యూనిట్-3లో అగ్నిప్రమాదం

**సురక్షితంగా అదుపులోకి తీసుకొచ్చిన అధికారులు...**




శేరిలింగంపల్లి, మే 18 (వాయిస్ టుడే): భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఈఎల్) ఆధ్వర్యంలో, టీజీజెన్‌కో సమన్వయంతో నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (5ఇ800 మెగావాట్లు)లోని యూనిట్-3కు సంబంధించిన కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్ (సిఓడి) మరియు ట్రయల్ ఆపరేషన్ ప్రక్రియలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం కావడంతో ప్రాజెక్ట్ మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 3200 మెగావాట్లకు చేరుకుంది. అయితే, మే 17, 2026న మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో యూనిట్-3లోని టర్బైన్ డ్రైవన్ బాయిలర్ ఫీడ్ పంప్ (TDBFP-A) ప్రాంతంలో స్థానికంగా అగ్నిప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బీహెచ్‌ఈఎల్ ఇంజినీర్ల సాంకేతిక పర్యవేక్షణలో నిర్వహిస్తున్న సాధారణ పోస్ట్-సిఓడి స్థిరీకరణ పనుల సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే భద్రతా ప్రమాణాల ప్రకారం యూనిట్‌ను మాన్యువల్‌గా ట్రిప్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అనంతరం ప్లాంట్ యాజమాన్యం అత్యవసర స్పందన వ్యవస్థను వెంటనే అమల్లోకి తెచ్చింది. అంతర్గత అగ్నిమాపక బృందాలు, ప్లాంట్ ఫైర్ సర్వీసెస్ సిబ్బంది సహకారంతో మంటలను తక్కువ సమయంలోనే అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదని అధికారులు స్పష్టం చేశారు. ఘటనాస్థలంలో పనిచేస్తున్న సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించి, వారి వివరాలను ధృవీకరించినట్లు తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం కీలక యంత్రాంగానికి పెద్దగా నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. ప్రభావిత ప్రాంతాన్ని బీహెచ్‌ఈఎల్ సాంకేతిక బృందాలు పరిశీలిస్తూ, నష్ట తీవ్రతను అంచనా వేస్తున్నాయి. పునరుద్ధరణ మరియు మరమ్మతు పనులను తక్షణమే ప్రారంభించి, యూనిట్‌ను త్వరితగతిన పూర్తి స్థాయిలో కార్యకలాపాలకు తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని బీహెచ్‌ఈఎల్ తెలిపింది. తెలంగాణ విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతానికి యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా తమ కట్టుబాటును కొనసాగిస్తామని సంస్థ పేర్కొంది.



# 22వ వార్డులో మిషన్ భగీరథ నూతన పైపు లైన్ల పనులు ప్రారంభం

**భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..):- 22వ వార్డు పరిధిలోని న్యూ రామ్ నగర్లో నూతనంగా ఇండ్ల నిర్మాణం అయిన ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాల నుండి మిషన్ భగీరథ పైపు లైను లేదని గత వారం రోజుల క్రితం ఆ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే అట్టి పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఇట్టి పనులను సోమవారంరోజు మునిసిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశానుసారం పట్టణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని, ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానికులు చల్ల కిషోర్, పుల్ల శివ, భుషపక బిక్షపతి, జాలిగం శివ, శివతేజ, శ్రీనివాస్ చారి, దినేష్, సంతోష్ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సెలవులకు ఊరెళ్తున్నారా..?

**అప్రమత్తంగా ఉండండి**

**భద్రతా సూచనలు జారీ చేసిన తెలంగాణ పోలీస్**

సైబరాబాద్, మే 18 (వాయిస్ టుడే): వేసవి సెలవుల నేపథ్యంలో కుటుంబాలతో కలిసి పలు ప్రాంతాలకు ప్రయాణాలు చేసే ప్రజలు తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలంగాణ పోలీసులు సూచించారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో చోరీలు, దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు. ఇంట్లో విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, ముఖ్యమైన పత్రాలు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగా పరిశీలించుకోవాలని తెలిపారు. స్మార్ట్ అలారమ్‌లు, మోషన్ సెన్సర్లు వంటి ఆధునిక భద్రతా పరికరాలను వినియోగించడం ద్వారా ఇళ్లకు అదనపు రక్షణ కల్పించవచ్చని పేర్కొన్నారు. బయటకు కనిపించే తాళాలు లేదా గేట్లను కర్టెన్లు, షేడ్లతో కప్పివేయడం ద్వారా ఇంట్లో ఎవరూ లేరనే అనుమానం రాకుండా చూసుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో ఇంట్లో లైట్లు వెలిగేలా ఏర్పాటు చేసుకోవడం లేదా ఆటోమేటిక్ లైటింగ్ వ్యవస్థలను వినియోగించడం ద్వారా ఇల్లు ఖాళీగా లేదనే భావన కలిగించవచ్చని అధికారులు తెలిపారు. ప్రయాణాలకు వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, దీంతో ఆయా కాలనీల్లో పోలీస్ పహారా మరింత పెంచే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన, ముందస్తు జాగ్రత్తలతోనే సెలవుల సమయంలో ఆస్తి సంబంధిత నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలంగాణ పోలీసులు స్పష్టం చేశారు.



# కొంపల్లి ఆర్మీ భూముల ఆక్రమణపై అకుల సతీష్ మరియు బృందం ఫిర్యాదు

కుత్బుల్లాపూర్ మే 18(వాయిస్ టుడే ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం కొంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 100లో ఉన్న ఆర్మీ ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణల విషయమై అకుల సతీష్ మరియు ఆయన బృందం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు అందజేశారు. సుమారు 776 ఎకరాల ఆర్మీ భూమిలో దాదాపు 3.6 ఎకరాలను కొంతమంది వ్యక్తులు నకిలీ పత్రాలు, తప్పుడు రికార్డులు సృష్టించి ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆక్రమణదారులు కాంపౌండ్ వాల్స్, అంతర్గత రోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి అక్రమ వెంచర్‌గా అభివృద్ధి చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కొంతమంది రెవెన్యూ, జిహెచ్ఎంసి మరియు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తూ పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు.గతంలో ఈ అంశంపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రస్తుతం బయటపడుతున్న వివరాల ప్రకారం కొంతమంది ఎమ్మెల్యే అనుచరుల ప్రమేయం ఈ భూ స్కామ్‌లో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఒక ఎమ్మెల్యే సహకారం లేకుండా ఇంత పెద్ద స్థాయిలో ఆర్మీ భూముల ఆక్రమణ జరగడం సాధ్యం కాదని నల్ల జై శంకర్ గౌడ్ మరియు అకుల సతీష్ పేర్కొన్నారు. అలాగే ఆర్మీ, రెవెన్యూ, జిహెచ్ఎంసి మరియు సర్వే శాఖలతో కలిసి వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి, ఆక్రమణకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలను తొలగించి భూమిని తిరిగి ఆర్మీ శాఖకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులి బాలరాం, మనీష్ నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.దేశ రక్షణకు సంబంధించిన ఆర్మీ భూముల ఆక్రమణ జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి లేకుంటే రాబోయే రోజుల్లో హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్ బి అన్ని కార్యాలయాలను ముట్టడిస్తాం: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ మే 18(వాయిస్ టుడే ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఐడిపిఎల్ వద్ద గల హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్ బి జి ఎం కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కలిసి పాల్గొన్న మహ్మద్ రఫీ ఈ కార్యక్రమం లో చింతల్ డివిజన్ సమస్యలు భగత్ సింగ్ నగర్లో గత రోజుల నుండి పొల్యూషన్ సమస్య,చింతల్ డ్రైనేజి సమస్య న్ఎల్ బి నీటి సమస్య,వాళ్ళబాయ్ పటేల్ నగర్ నీటి సమస్యలు డివిజన్ సీనియర్ నాయకులతో కలిసి జి ఎం మాధవి లత వివరించిన మహ్మద్ రఫీగారు ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, యూవజన నాయకులు పాల్గొన్నారు.



# రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసిన కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి సభ్యులు

నాచారం (వాయిస్ టుడే):కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సాధన సమితి సభ్యులు రెవెన్యూ శాఖ మంత్రి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లమని, ఈ హామీల అమలుకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుండి మండల డివిజన్ జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ధర్నాలు ముట్టడి కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా మార్చిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ముట్టడితోపాటు నిరాహార దీక్షలు పెద్ద ఎత్తున చేపడుతామని. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది దీనికి స్పందించిన మంత్రి వచ్చే క్యాబినెట్ సమావేశాల్లో ఈ హామీల అమలుకు క్యాబినెట్లో తనవంతుగా చర్చించి హామీల అమలకుకృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం, విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం మారకవేణి చంద్రశేఖర్ యాదవ్, చిత్తలూరి వేణు గౌడ్ పాల్గొన్నారు

# రైతులకు మద్దతు ధర.. కేంద్ర క్యాబినెట్లో కీలక నిర్ణయాధినేత
# రైతు బాంధవుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకీ..పాదాభివందనాలు

### బిజెపి కిసాన్ మోర్చ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):- ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి) పెంపు..దేశ వెన్నెముక అయిన రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నదని,2026-27 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వివిధ పంటల కనీస మద్దతు ధరలను భారీగా పెంచుతూ కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపడం రైతులకు ఎంతో ఆనందదాయకమని, బిజెపి కిసాన్ మోర్చ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా.. ఈ విధంగా రైతులకు వారు పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను క్యాబినెట్లో ఆమోదించడం ఎంతో సంతోషకరమని, ఈ ఘనత భారతదేశ అధినేత.. మహనీయుడు..మహా మహా..మహాత్ముడు.. రైతు బాంధవ్యుడు.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే దక్కుతుందని కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు జగన్మోహన్ రెడ్డి అభివర్ణించారు.

ఇందులో భాగంగా..ధాన్యాలు ఒ తృణధాన్యాలు.. క్వింటాలుకు..వరి (గ్రేడ్ ఏ): రూ.2,461..మొక్కజొన్న: రూ.2,410 సజ్జలు: రూ.2,900రాగులు: రూ.5,205హైబ్రిడ్ జొన్నలు: రూ.4,023 మల్దండి జొన్నలు: రూ.4,073..పప్పుదినుసులు పెసర్లు: రూ.8,780 (అత్యధికం) కందులు: రూ.8,450 మినుములు: రూ.8,200..నూనె గింజలు ఒ ఇతర పంటలు.. నువ్వులు: రూ.10,346..ఒడిసలు: రూ.10,052..పొద్దుతిరుగుడు: రూ.8,343..వేరుశనగ: రూ.7,517 సోయాబీన్: రూ.5,708 పత్తి (లాంగ్ రకం): రూ.8,667 పత్తి (మధ్యరకం): రూ.8,267 ముఖ్య ఉద్దేశం:పెట్టుబడి ఖర్చుల కంటే కనీసం 50% అదనపు లాభం రైతుకు చేకూరాలనే లక్ష్యంతో ఈ ధరలను నిర్ణయించడం జరిగింది. ఇది అన్నదాతల ఆర్థిక స్వావలంబనకు ఎంతో దోహదపడుతుందన్నారు. దేశానికి వెన్నెముక అయినా రైతులకు భారత ప్రధానమంత్రి మద్దతు ధర ప్రకటించడంతో రైతులు మరింత అభివృద్ధి చెంది..దేశ భవిష్యత్తుకు పునాది బాటలు వేస్తారని, ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ప్రకటించడం, క్యాబినెట్లో ఆమోదించడంతో రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూడవచ్చన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వినూత్న నిరసన
# తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

### 27 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా అధికారులపై కఠిన చర్యలు తప్పవు: ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సోమవారం ఉదయం 6 గంటలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాదాల వద్ద నుంచి కొలనుపాక సోమేశ్వర ఆలయం వరకు సుమారు 27 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర నిర్వహించారు.ఈ సైకిల్ యాత్రలో భాగంగా యాదగిరిపల్లి, వంగపల్లి, రామాజీపేట, పెద్ద కందుకూరు, చిన్న కందుకూరు, బాహుపేట తదితర గ్రామాల మీదుగా ప్రయాణిస్తూ ఆలేరు మార్కెట్ యార్డు సహా మొత్తం తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి ధాన్యం కొనుగోలు పరిస్థితులు, రవాణా సమస్యలు, హమాలీల కొరత, లారీల అందుబాటు వంటి అంశాలపై ఆరా తీశారు.కొన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపులో జాప్యం ఉన్నట్లు గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంటనే తొమ్మిది కొనుగోలు కేంద్రాలకు లారీలు సమకూర్చి ధాన్యం రవాణా ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ఇంధన ధరల వల్ల రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనికి నిరసనగా వచ్చే నెల రోజుల పాటు ఆలేరు నియోజకవర్గ పర్యటనల్లో అధికార వాహనం, ఎస్కార్ట్ వాహనాలను వినియోగించకుండా కేవలం ఎలక్ట్రిక్ స్కూటీల ద్వారానే ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలనుతెలుసుకుంటానని ఎమ్మెల్యే వెల్లడించారు.



## హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ కు వినతిపత్రం
### ::: ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం రోజు హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా లేవనెత్తిన సమస్యలలో భాగంగా బీరప్ప గడ్డ – వాకిటి బుచ్చి రెడ్డి ఇంటి వద్ద కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం. బీరప్ప గడ్డ రామాలయం గల్లీ – కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు. చిలకనగర్ కుమారి కుంట – గత రెండు వారాలుగా నీటి సరఫరా లేదు, వెంటనే పునరుద్ధరించాలి. బీరప్ప గడ్డ డివిజన్ శ్రీనగర్ – వాటర్ పొల్యూషన్ సమస్య, కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు. ఉప్పల్ డివిజన్ – ఓల్డ్ విలేజ్, కురుమ నగర్, ఉప్పల్ హిల్స్, విజయపురి కాలనీలో గత రెండు వారాలుగా మంచినీటి సరఫరాలో ప్రెషర్ లేదు. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్ – వాటర్ పొల్యూషన్, వెంటనే కొత్త పైప్ లైన్లు ఏర్పాటు. రామంతాపూర్ బాగాయత్ – కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలి. ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ: “ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ప్రజలు నీళ్ల లేక, కలుషిత నీళ్ల తాగి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి. టెండర్ పూర్తయిన చోట పనులు వేగవంతం చేయాలి” అని కోరారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ కర్తవ్యం.**

ఈ కార్యక్రమం అకిటి ఆగం రెడ్డి, రాజేష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,అరుణ్ పటేల్, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి ,మహేందర్ ముదిరాజ్, జగదీష్, అశోక్, బాలచందర్, అనూప్, మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.




## ఘనంగా హిందూ సమ్మేళనం

నాచారం (వాయిస్ టుడే): ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం ఆవర ణలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా కీసర సాయిదత్తా పీఠం పీఠాధిపతులు స్వామి రామానంద ప్రభూజీ, ప్రధాన వక్తగా సీనియర్ జర్నలిస్ట్ కస్తూరి రాకా సుధాకర్, సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత మహిళా కన్వీనర్ రుక్మిణి మాట్లాడారు. గడప లోపలే హిందువులు.. గడప దాటితే అందరూ బంధువులనే సందేశాన్ని ప్రకటించారు. ప్రతిభారాజ్ గౌడ్ నేతృ త్వంలో సాంస్కృతిక కార్యక్రమాలు, భరతమాత పూజ, దేశభక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు సాల్వేరు కోటేశ్వర్రావు, ప్రధాన కార్యదర్శి పార్వతీ పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు పంచముఖి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కూరెల్లి కిరణ్ గౌడ్, గోపాలచారి, కుమార్ షాను, భాస్కర్, శ్రీనివాస్, రమేష్, రామ్ చరణ్, ప్రభాకర్, విశాల్ శర్మ, విశాల్ , శ్రీనాథ్, పుష్ప, సునీత, వెంకట్రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం కోసం.. సమీక్ష సమావేశం
### బిఎల్ఏలు & డివిజన్ అధ్యక్షుల నియామకంపై కీలక సమావేశం



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసే దిశగా నేడు సమీక్షా సమావేశం జరిగింది. మల్కాజ్‌గిరి పార్లమెంట్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులతో సమావేశమయ్యారు. బూత్ లెవల్ ఏజెంట్లు నియామక ప్రక్రియ వేగవంతం , డివిజన్ అధ్యక్షుల నియామకంపై చర్చ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం, ప్రజా పాలన కార్యక్రమాలను గడప గడపకు తీసుకెళ్లడం. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ: “రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తోంది. ఆ ఫలాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బి ఎల్ ఏ నుండి డివిజన్ అధ్యక్షుడి వరకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలి” అని పిలుపునిచ్చారు. పరమేశ్వర్ రెడ్డి “ఉప్పల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయని,సంస్థాగతంగా బలంగా ఉంటే ఎన్నికల్లో తిరుగులేదు. కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది” అని భరోసా ఇచ్చారు. బూత్ నుండి బలం.. బలం నుండి గెలుపు ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా ఆకారం రమేష్



హైద్రాబాద్ (వాయిస్ టుడే):ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికా రిగా మహంకాళి సికిం ద్రాబాద్ జిల్లా చిలకల గూడకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఆకారం రమేష్ నియ మితులయ్యారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ శుక్ర వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా రెండోసారి నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని అన్నారు. తనకు మరోమారు అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచం ద్రావు, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, ఓబీసీ మెర్చా అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్, తెలంగాణ స్టేట్ ఇన్చార్జి అభిపాటిల్కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- రానున్న రోజుల్లో పదిమంది కురుమ బిడ్డలు ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలో అడుగు పెట్టాలని, కురుమ సమాజం రాజకీయంగా,సామాజికంగా మరింత బలపడాలి” అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.ఉప్పల్ రామంతాపూర్‌లో నిర్వహించిన బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుమలు అంటే నమ్మకానికి మారుపేరని అన్నారు. సమాజం కోసం కష్టపడే స్వభావం, ఇచ్చిన మాట నిలబెట్టుకునే గుణం కురుమల ప్రత్యేకత అని కొనియాడారు. కురుమ సమాజం ఐక్యంగా ఉంటే రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం సాధించగలదని, యువత ముందుకు వచ్చి నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



## రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవి లత రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో ఉంటున్న వయోవృద్ధులను ముఖాముఖి జరిపి ఆశ్రమంలో వారికి కల్పిస్తున్న వసతుల గురించి సమీక్షించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వయోవృద్ధులకు ఆశ్రమము ముందు స్థలంలో సరైన నీడకై షెడ్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేసారు. తదుపరి భువనగిరిలోని గ్రేస్ బాలల హోం ను సందర్శించి, ఈ వేసవి సెలవులలో బాలలకు వివిధ స్కిల్స్ లలో శిక్షణ ఇప్పించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## యాదాద్రి ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్ (మహిళలు) వారు తయారు చేసిన మునుగ టీ ని ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారంరోజు యాదాద్రి ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్ (మహిళలు) వారు తయారు చేసిన మునుగ టీ ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. మహిళలు వారు చేసిన టీ ఉత్పత్తుల గురించి తెలుకొని ఇలాంటి కొత్త తరహా ఆలోచలనతో ముందుకి సాగుతూ వారి జీవన ప్రమాణాలని మెరుగుపర్చుకోవాలని దానికి ప్రభుత్వం తరుపున సహకారం కూడా ఇస్తామని కలెక్టర్ చెప్పారు. ఇట్టికార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి , అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, భాస్కర్ రావు, నాగిరెడ్డి , రమణా రెడ్డి , మాధవి , జిల్లా అధికారులు పత్రిక విలేకరులు ప్రాసెసింగ్ యూనిట్ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ప్రముఖ సినీ కవి , రచయిత సుద్దాల అశోక్ తేజ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అకిటి ఆగంరెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- బీరప్పగడ్డ డివిషన్లోని శ్రీ నగర్ కాలనీలో సుద్దాల అశోక్ తేజ నివాసంలో వారి జన్మదిన సందర్భంగా ఎ ా రి ని మర్యాదపూర్వకంగా కలిసి అ బి, ్రపా య ా ల ా పంచుకోడం జరిగింది.ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి మేము రుణపడి ఉన్నామని, కళా సాహిత్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని, నా లాంటి వారికీ కోటి రూపాయలు 300 గజాల స్థలం ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మహేందర్ ముదిరాజ్, జగదీష్, బాలచందర్, వంశీ, కాశి తదితరులు పాల్గొన్నారు.

# ఎప్సేట్ స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన చిల్కానగర్ నివాసి ఎంఎం రుషిని సన్మానించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):= తెలంగాణ ఎప్సేట్ స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన చిల్కానగర్ నివాసి ఎం ఎం రుషి నీ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ఎప్సేట్ ఫలితాల్లో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించిన చిల్కానగర్ కు చెందిన విద్యార్థిని ఎం .రుషి ని తన నివాసానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ తన డివిజన్ నివాసి కొండల్ రెడ్డి శ్రీలత కుమార్తె ఋషి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం తల్లి దండ్రులకే కాకుండా చిల్కానగర్ కి కూడా ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చిందని, సోమవారంరోజు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి వారి నివాసంలో వచ్చి వారికి శాలువాతో సత్కరించి వారికి మిఠాయి తినిపించి వారికి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే చిలుక నగర్ అనే ప్రాంతానికి గొప్ప పేరు తెచ్చారని మునుముందు కూడా వారు ఎన్నో ర్యాంకులు సాధించాలని, మంచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలుపుతూ భవిష్యత్తులో వారికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న ముందుండి వారికి సహకరిస్తానని తెలుపుతూ ఆ భగవంతుడు ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లిమోహన్,మాస శేఖర్, అశోక్ చారి, యాదగిరి , పోచయ్య, శ్యామ్ ,బీరప్ప గడ్డ బాలు ,బంటి గౌడ్,చిన్న, శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, అంజయ్య మొదలగువారు పాల్గొన్నారు.



# సెల్ టవర్ ఏర్పాటుకు వ్యతిరేకంగా బస్తీవాసుల నిరసన



హైద్రాబాద్ (వాయిస్ టుడే):అంబర్పేట్ నియోజకవర్గం నల్లకుంట శివం రోడ్‌లో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ నరసింహ బస్తీ వాసులు సోమవారం ఆందోళనకు దిగారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో నిర్వహించడంతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికుల కథనం ప్రకారం నరసింహ బస్తీలోని ఓ భవనం పైభాగంలో ఎయిర్‌టెల్ సెల్ టవర్‌ను అక్రమంగా ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. కేవలం 60 గజాల స్థలంలో నాలుగు అంతస్తుల భవనం నిర్మించి దానిపై సెల్ టవర్ ఏర్పాటు చేయడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని బస్తీవాసులు మండిపడ్డారు. టవర్ వల్ల రేడియేషన్ ప్రభావంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. బస్తీలో చిన్న చిన్న ఇళ్లు, ఇరుకు వీధులు ఉండగా ఇలాంటి భారీ టవర్ ఏర్పాటు చేయడం ప్రమాదకరమని వారు పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో రోడ్డెక్కాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహిళలు శివం రోడ్‌పై నిరసన తెలిపారు. దీంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళలను సముదాయించే ప్రయత్నం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి టవర్‌ను తొలగించకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బస్తీవాసులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బస్తి ప్రెసిడెంట్ భూపతి బస్తీ వాసులు జ్యోతి, నందు, లక్ష్మణ్ కుమార్, మల్లేష్, సాయినాథ్, రాణి, సుమలత, ఉమావతి, సవిత తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి పిఆర్ఓగా రాజ్‌కుమార్



హైదరాబాద్, మే 18: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ) జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి రాందాస్ ఆత్వలే రెండు తెలుగు రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ప్రజా సంబంధాల అధికారి (పీఆర్ఓ)గా టి.రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంచార్జి పేరం శివనాగేశ్వర రావు గౌడ్ చేతుల మీదుగా రాజ్ కుమార్ నియామకపు పత్రాన్ని అందుకున్నారు. పార్టీ అధినేత, కేంద్రమంత్రి ఆదేశాల మేరకు రాజ్ కుమార్ ను నియమించినట్లు శివనాగేశ్వర రావు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాచిగూడలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పార్టీ అభివృద్ధి తో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్ళి పార్టీకి మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషిచేస్తానని తెలిపారు. ప్రజలకు, పార్టీకి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారారం కోసం తనవంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## భట్రాజు కుల అభ్యున్నతికి కృషి చేస్తా
## కుల సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యం : చక్రహరి బాలరాజు



హైదరాబాద్, మే 18: భట్రాజు కుల సభ్యుల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ భట్రాజు ఫెడరేషన్ నూతన చైర్మన్ చక్రహరి బాలరాజు పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. తెలంగాణ హ్యూమన్ రైట్స్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో జరిగిన అభినందన కార్యక్రమంలో చక్రహరి బాలరాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చక్రహరి బాలరాజు మాట్లాడుతూ, భట్రాజు కులానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పనిచేస్తాను. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో కుల సభ్యులకు పూర్తి స్థాయిలో సహాయం అందేలా కృషి చేస్తాను. యువత రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా ఎదగడం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు. ఫెడరేషన్‌ను కేవలం పేరుకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే వేదికగా తీర్చిదిద్దుతామని, ప్రతి మండలం, ప్రతి జిల్లాలో కుల సభ్యుల సమస్యలను తెలుసుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యాసభట్టు శ్రీవాణి మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందాలి. భట్రాజు కుల సభ్యులు విద్యలో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో ముందుకు రావాలి. ముఖ్యంగా యువత ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి సంఘాలు మార్గనిర్దేశం చేయాలి అని అన్నారు. అలాగే మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యావంతులైన యువత సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘ బలోపేతం జరిగితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారాయణ కాలేజీ విద్యార్థి వ్యాసభట్ యువన్ శివాన్ష ఎంసెట్‌లో 1250 ర్యాంక్ సాధించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ, సమాజ అభ్యున్నతికి నాయకత్వం ఎంతో కీలకం. చక్రహరి బాలరాజు నాయకత్వంలో భట్రాజు ఫెడరేషన్ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నామన్నారు. సామాజిక సేవ, ప్రజా సమస్యల పరిష్కారంలో యువ నాయకులు ముందుకు రావడం శుభపరిణామం" అని అన్నారు. అంతేకాకుండా కుల సంఘాలు కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం కాకుండా విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయాలని సూచించారు.

## మజ్లిస్ పార్టీకి కొమ్ముకాస్తున్న ప్రభుత్వం
### విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి



హైదరాబాద్, మే 18: మజ్లిస్ పార్టీకి రాష్ట్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఆరోపించారు. సోమవారం బర్కత్ పుర లో ఆయన మాట్లాడుతూ... గోవులను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తోందని అన్నారు. ఎంఐఎం నేతలు.. పోలీసులను భయభ్రాంతులకు గురిచేస్తున్న పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ అంటే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్" అనే మాటను రేవంత్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని అన్నారు. స్వయంగా రైతు బిడ్డలు అయిన ముఖ్యమంత్రి, డీజీపీలు గో రక్ష చట్టాలు అమలు చేయడంలో ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కోత కోసం డంపు చేసిన గోవులను విడిపించి, గోషాలలకు తరలించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా భాగ్యనగర్ లో గో హత్యలు విపరీతంగా పెరుగుతున్నాయని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కారణమని బాలస్వామి ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కక్కుర్తి పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఎంఐఎం ఆదేశాలకు తలొగ్గిందని విమర్శించారు. ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు నడిరోడ్డుపై వచ్చి పోలీసులపైనే దౌర్జన్యం చేస్తున్నప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత హేయమని ఆయన విమర్శించారు. స్వయంగా రైతు బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, డిజిపి సి వి ఆనంద్ గారు గోరక్షణలో ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యాధునిక గోషాలలు నిర్మిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి..మరి గోవులను విపరీతంగా కోతకు తరలిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు." ముస్లిం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే ముస్లిం" అనే మాటను నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతుడు అవుతున్నాడని ఎద్దేవా చేశారు. ముస్లింల మెప్పుకోసం హిందువుల గొంతు కోస్తారా..? అని ప్రశ్నించారు. హిందువుల మనోభావాలు తాకట్టుపెట్టి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. గోరక్ష చట్టాలు అమలు చేయడంలో పోలిస్ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని బాలస్వామి ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులకే సవాల్ సవాల్ చేస్తూ.. భయభ్రాంతులను సృష్టిస్తున్న ఎంఐఎం నేతలను కట్టడి చేయడంలో చేతులు ముడుచుకుంటున్నారని విమర్శించారు. బక్రీద్ దగ్గర పడుతున్న కొద్దీ వేలాది గోవులు భాగ్యనగర్ పాతబస్తీకి చేరుకున్నాయని, వాటిని కాపాడి గోశాలలకు తరలించాలని పోలీసులను డిమాండ్ చేశారు. నడిరోడ్డుపై పోలీసులను ఎంఐఎం నేతలు భయపెడుతుంటే కూడా స్పందించకపోవడం దారుణం అన్నారు. పైగా గోరక్ష చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న హిందూ సంస్థల నాయకులపై కేసులు పెట్టడం అత్యంత దారుణం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ సంస్థల నాయకులను భయపెట్టి గోవుల హంతకులకు మద్దతిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవడం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు పేరుకు మాత్రమే ఉన్నాయని, ఎక్కడ కూడా ఆవులను పట్టుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం స్పందించి అక్కడక్కడ డంపు చేసిన గోవులను వెంబడే విడుదల చేసి గోషాలకు తరలించాలని బాలస్వామి డిమాండ్ చేశారు.




## ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని
# ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి వినతి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసం లో ఆశా వర్కర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమ సమస్యలు, విధుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆశా వర్కర్లు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా వర్కర్ల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## రామంతాపూర్‌లోని బీరప్ప కల్యాణ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– రామంతాపూర్‌లోని బీరప్ప దేవాలయంలో నిర్వహించిన బీరప్ప కల్యాణ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఎమ్మెల్యే గారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు, ఉప్పల్ ప్రాంత ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాణాలు కాపాడిన ఓయూ పోలీసులు



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):ఓయూ పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడారు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు యత్నించిన మల్లేశ్ను డయల్ 100 సమాచారంతో వెంటనే చేరుకొన్న పోలీసులు ఉరితాడి నుంచి సురక్షితంగా కిందకు దించారు. అనంతరం కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. వేగంగా స్పందించిన పోలీసు సిబ్బందిని అధికారులు అభినందించారు.



## నిజమైన ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయండి

హైదరాబాద్, మే 18: తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన నిజమైన ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని కాచిగూడకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సునిల్ బిడ్లాన్ నేతృత్వంలో పలువురు ఉద్యమకారులు సోమవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు మోతే శోభన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. టీఆర్ఎస్ వ్యవస్థాపకులలో ఒకరుగా ఉన్న సునిల్ బిడ్లాన్ అప్పట్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి పోలీస్ స్టేషన్లలో కేసుల్లో ఇరుకుని ఆర్థికంగా ఎంతో నష్టపోయారు. ఇప్పటికీ తెలంగాణ ఉద్యమకారుల పక్షాన పోరాటం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, కట్టా సుధాకర్, అంజిగౌడ్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరి నర్సింహులుకు పీహెచ్ డీ



హైదరాబాద్, మే 18: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో మద్దూరి నర్సింహులు డాక్టరేట్ పట్టా (పిహెచ్ డీ) సాధించారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన నర్సింహులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తి చేసి కాచిగూడలో ఉంటూ ఉన్నత చదువులు చదువుకుంటున్నాడు. 'మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ సాంకేతికతలను ఆధారంగా చేసుకొని డిజిటల్ మార్కెటింగ్ లో లీడ్ కన్వర్షన్ ప్రక్రియను సమగ్రంగా అంచనా వేసే విధానాలపై ఆయన పరిశోధన చేశారు. తమిళనాడు. కాంచీపురంలోని శ్రీ చంద్రశేఖర సరస్వతి విశ్వ విద్యాలయంకు తన పరిశోధన పత్రాలను సమర్పించారు. పరిశోధనకు సంబంధించిన పీహెచ్ డీ వైవా పరీక్షను ఇటీవల పూర్తి చేసుకుని పీహెచ్డీ సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం కాచిగూడ లోని సద్గుణబాల కార్యాలయంలో నర్సింహులును ఆర్ఎస్ఎస్ నేత డిఆర్ఎస్ నరేంద్ర, విద్యావేత్తలు, ప్రముఖులు అభినందించి సత్కరించారు.